మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

10.7.2026 శుక్రవారం Friday | సంపుటి (Volume): 11 సంచిక (Issue) : 74 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

శ్రేయోభిలాషులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## నాలుగో టీ20లోనూ భారత్ చిత్తు





# తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా
# తీర్చిదిద్దడమే లక్ష్యం


### 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థ
### దేశ ఆర్థిక వ్యవస్థలో 10శాతం వాటా సాధించేలా ప్రణాళికలు
### ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలింపు
### హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి తప్పించే చర్యలు
### ఇండియాస్ నెక్ట్స్- జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్ ప్రారంభంలో సీఎం రేవంత్

**జనతా న్యూస్, హైదరాబాద్,జూలై9 :** 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థగా ఎదుగు తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. షాబాద్ మండలం సీతారాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియాస్ నెక్ట్స్- జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే.. స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పాం. ఏటా 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటకి వస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలి. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్

మిగతా 2 లో



### మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్
## తొలిదశ పనులకు గ్రీన్ సిగ్నల్
రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు



# మన సంకల్పం అచంచలమైనది
## ద్వైపాక్షిక భాగస్వామ్యమే కీలకం

### పలు ఒప్పందాలపై భారత్-ఆస్ట్రేలియా సంతకాలు
### అణుశక్తి, సముద్ర భద్రత, రక్షణ, కీలక ఖనిజాల రంగాల్లో సహకారానికి రోడ్‌మ్యాప్
### ప్రపంచవ్యాప్తంగా సిందూర్ ప్రకంపనలు
### ఉగ్రవాదంపై పోరాటం ఉమ్మడిది...
### ఉద్రిక్తతలు, సంఘర్షణలను చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోగలం
### మెల్బోర్న్ మీట్లో ప్రధాని మోడీ

3



## ఇండో-పాక్ యుద్ధం ఆపింది నేనే
### 11 యుద్ధ విమానాలు కూలిపోయాయి
### మరోసారి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య



## హరీష్‌రావుపై కేసీఆర్‌కు
# నమ్మకం లేదు



### అందుకే మంత్రి పదవికి దూరం పెట్టారు
### ఎల్‌నినోపై కార్యాచరణ చేపడతున్నాం
### సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

02

ఇరిగేషన్‌లో హరీశ్‌రావు నిష్ణాతుడైతే వాళ్ల మామ కేసీఆర్ ఆయనను మంత్రి పదవి నుంచి మొదట్లో ఎందుకు తొలగించారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్‌రావుపై కేసీఆర్‌కు నమ్మకం లేకనే మంత్రి పదవి నుంచి తీసేశారని విమర్శించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్‌రావుకి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

# బీఆర్ఎస్ ఖాతాలోని 1400 కోట్లు పంచాలి

### అమరుల కుటుంబాలకు పంచి నిజాయితీ చాటాలి
### టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత డిమాండ్

బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ.1,400 కోట్లు అమరుల కుటుంబాలకు పంచాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆ డబ్బు క్విడ్ ప్రోకో ద్వారా వచ్చింది కాదా?అని ప్రశ్నించారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెంలో కవిత పర్యటించారు.





### వ్యవసాయ రంగానికి
## పెద్దపీట వేస్తున్నాం

### రెండున్నరేళ్లలోనే 35వేల కోట్లు రైతులకు అందచేత
### రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నాం
### బీఆర్ఎస్ పాలనలో క్రాప్ డ్యామేజ్‌కు కెసిఆర్ ఒక్క పైసా ఇవ్వలేదు
### ఖమ్మం పర్యటనలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

.. వివరాలు 2లో

## బండి భగీరథ్‌కు షరతులతో కూడిన బెయిల్
### దర్యాప్తుకు సహకరించాలని హైకోర్టు ఆదేశం

.. వివరాలు 2లో

# కాంగ్రెస్ ఖేల్ ఖతం
## సీఎం రేవంత్ సొంత సర్వేలోనే తేటతెల్లం



### సగం పదవీకాలం పూర్తవడంతో పాలన, నాయకత్వంపై ముఖ్యమంత్రి విస్తృత సర్వే
### ప్రజావ్యతిరేకత తీవ్రంగా ఉన్నట్లు వెల్లడి
### ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే 78సీట్లతో బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం
### రెండు మీడియా సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ఇంటెలిజెన్స్ సంస్థలూ ఇదే స్పష్టంచేశాయి
### మళ్లీ సీఎంగా కేసీఆరే రావాలంటున్నరు
### జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలతో సమావేశంలో కేటీఆర్

03

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయమైందని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే బీఆర్‌ఎస్సే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి సొంత సర్వేలోనే తేలిందని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కార్ సగం పదవీకాలం ముగిసిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి తన నాయకత్వం, పరిపాలనపై ఒక విస్తృత సర్వే చేయించుకున్నా రని, అందులో ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమైందని తెలిపారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ సుమారు 78 సీట్లతో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందని ఆ సర్వే తేల్చిందని వెల్లడించారు.

# హరీష్‌రావుపై కేసీఆర్‌కు నమ్మకం లేదు

## అందుకే మంత్రి పదవికి దూరం పెట్టారు

## ఎల్‌నినోపై కార్యాచరణ చేపడతున్నాం

## సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,జూలై9 :** ఇరిగేషన్‌లో హరీశ్‌రావు నిష్ణాతుడైతే వాళ్ల మామ కేసీఆర్ ఆయనను మంత్రి పదవి నుంచి మొదట్లో ఎందుకు తొలగించారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్‌రావుపై కేసీఆర్‌కు నమ్మకం లేకనే మంత్రి పదవి నుంచి తీసేశారని విమర్శించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్‌రావుకి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో వచ్చే వేసవి వరకు రిపేర్లు పూర్తి అవుతాయని తెలిపారు. బ్యారేజీలో డ్యామేజీల మరమ్మతులు చేయడానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తనకు మంత్రి పదవి ఇవ్వాలని అంటున్నారని.. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి చెప్పినట్లుగా హరీశ్‌రావు తమ పార్టీలో చేరుతారా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై సరైన సమయంలో సవివరంగా తాము సమాధానం చెబుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా జిల్లాల వారీగా కార్యాచరణకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రతి పరిస్థితినీ ప్రభుత్వం పర్యవేక్షిస్తోందన్నారు. గ్రామసభల ద్వారా ఎల్‌నినోపై చైతన్యం కల్పిస్తామన్నారు. శాస్త్రవేత్తల సూచనలతో పంటల ఎంపిక చేసుకోవాలని, ప్రతి రైతుకు సాంకేతిక సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రిజర్వాయర్ల నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి తెలిపారు. సాగునీటి వినియోగం శాస్త్రీయంగా నిర్వహిస్తామన్నారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో నిరంతరం సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. వదంతులను నమ్మొద్దని.. అధికారుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వర్చువల్‌గా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు.

# బండి భగీరథ్‌కు షరతులతో కూడిన బెయిల్

## దర్యాప్తుకు సహకరించాలని హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,జూలై9 :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కు ఊరట లభించింది. పోక్సో కేసులో అతడికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. దర్యాప్తునకు సహకరించాలని బండి భగీరథ్‌ను ఆదేశించింది. హైదరాబాద్‌లోని పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో అతడిపై పోక్సో కేసు నమోదైంది. మే 16న పోలీసులు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు వాయిదా వేసింది. పిటిషనర్ తరఫు న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ భగీరథ్ విద్యార్థి అని, 45 రోజులకుపైగా జైలులో ఉండటంతో జీవితంలో చాలా కోల్పోయాడన్నారు. పరస్పర అంగీకారంతో జరిగిన దానిపై కేసులు నమోదు చేయడం చెల్లదని.. ఇదే విషయాన్ని హైకోర్టు, సుప్రీంకోర్టులు పలు తీర్పుల్లో వెల్లడించాయన్నారు. బెయిల్ మంజూరు చేస్తే కోర్టు విధించిన షరతులకు కట్టుబడి ఉంటారన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే వాంగ్మూలాల సేకరణ మొదలైందన్నారు. దర్యాప్తు దాదాపు పూర్తికావచ్చిందని, గడువులోగా అభియోగ పత్రాన్ని దాఖలు చేస్తామన్నారు. ఈ దశలో బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేస్తారన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి జస్టిస్ కె.సుజన భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్‌గా కాంగ్రెస్ పంచాయితీ

## కొండా వర్సెస్, కడియం అన్నట్లుగా పరిస్థితులు

## మంత్రి పనితీరుపై కాంగ్రెస్ నేతలల్లో అసంతృప్తి

**వరంగల్,జూలై9 :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య కొనసాగుతున్న విభేదాలు జిల్లాలో అలజడి సృష్టిస్తున్నాయి. ఇప్పుడు కొండా వర్సెస్ కడియం లాగా పరిస్థితి మారింది. కొండా తీరుపైనా స్థానికంగా వ్యతిరేకత వస్తోంది. దేవాలయాలను గాలికి వదిలేశారని, అన్యాక్రాంత భూములపై చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్‌లోనే విమర్శలు ఉన్నాయి. ఇకపోతే తాజా వివాదం టీపీసీసీ దృష్టికి చేరాయి. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను బుధవారం కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖకు సంబంధించిన అంశాలపై తనకు సమాచారం ఇవ్వకుండా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏకపక్షంగా సమీక్షా సమావేశం నిర్వహించారని, ఇది ప్రభుత్వ ప్రోటోకాల్‌కు విరుద్ధమని కొండా సురేఖ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై పార్టీ పరంగా క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆమె టీపీసీసీ అధ్యక్షుడిని కోరారు. ఇదే విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆమె వివరించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా స్పందించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిణామాలు, గ్రూపు రాజకీయాలపై పార్టీ ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటోందని చెప్పారు. కొండా సురేఖ, కడియం శ్రీహరి ఇద్దరితో త్వరలోనే మాట్లాడి వివాదాన్ని సామరస్యంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించకూడదని, అలాంటి చర్యలను పార్టీ ఏమాత్రం సహించబోదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని ఆయన తెలిపారు.

# స్థిరంగా బంగారం ధరలు

**హైదరాబాద్,జూలై9 :** అంతర్జాతీయ భౌగోళిక కారణాల నేపథ్యంలో బంగారం ధరలు క్రమంగా తగ్గుదల నమోదు చేస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,43,120గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,31,190గా ఉంది.మరోవైపు వెండి ధరల్లో కూడా స్వల్ప తగ్గుదల నమోదైంది. కిలోకు వంద రూపాయల మేర తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడల్లో కిలో వెండి ధర రూ.2,44,900గా ఉంది.

# తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని తెలిపారు. గతంలోనూ రంగారెడ్డి జిల్లా ప్రజల త్యాగాల వల్లే ఓఆర్ఆర్, పరిశ్రమలు వచ్చాయన్నారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందుంటుంది. అయినప్పటికీ హైదరాబాద్‌ను కూడా కాలుష్య సమస్య వేధిస్తోంది. 1.34 కోట్ల మంది ఓఆర్ఆర్ లోపల నివసిస్తున్నారు. ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలని నిర్ణయించాం. పెరి అర్బన్ రీజియన్‌లో ప్రత్యేక మాన్యుఫ్యాక్చరింగ్ జోన్లు ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాజకీయంగా ఎన్ని ఆరోపణలు వచ్చినా తమ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని సీఎం అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధికి అందరూ సహకరించాలని ప్రతిపక్షాలను కోరారు. అధికారం కోల్పోయిన బాధ ఉన్నా అభివృద్ధిని అడ్డుకోవద్దని, తమ ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్న సీఎం.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నామని చెప్పారు. అందుకే ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న సుమారు 2,100 చ.కి.మీ. ప్రాంతాన్ని ఏరియాగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని తెలిపారు. అలాగే రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్ ప్రాంతాలుగా విభజించి సమతుల అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని వెల్లడించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ 10శాతం వాటా సాధించేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజల సహకారంతో 2034 నాటికి రాష్ట్రాన్ని1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించాలంటే మెరుగైన మౌలిక సదుపాయాలు అవసరమని సీఎం అభిప్రాయ పడ్డారు. యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు, స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీతారాంపూర్‌లో సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ ప్రారంభం కావడం సంతోషకరమని పేర్కొన్న సీఎం.. ఈ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన



కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడంతో పాటు ఉపాధి కోసం వ్యాపార సముదాయాలు నిర్మించి అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా రైతులు చేసిన త్యాగాల వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని సీఎం కొనియాడారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు 100 మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సీతారాంపూర్‌లో నిర్మిస్తున్న ఆలయ ప్రారంభోత్సవానికి త్వరలో మరోసారి వస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజల సహకారంతో తెలంగాణను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలిదశ పనులకు గ్రీన్ సిగ్నల్

## రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్,జూలై9 : మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలి దశ పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. జోన్-1ఏ, జోన్-1బీ ప్రాధాన్య కారిడార్లలో మూసీ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 9.20 కి.మీ., ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 11.80 కి.మీ. మేర అభివృద్ధి పనులు కొనసాగనున్నాయి. మొత్తం 21 కి.మీ. ప్రాధాన్య స్ట్రెచ్‌లో రివర్‌ఫ్రంట్ పనులు జరుగనున్నాయి. భూసేకరణ వ్యయం మినహా రూ.7,345.12 కోట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో ఏడీబీ నుంచి రూ.4,500 కోట్ల రుణాన్ని తీసుకోనుండగా..మిగతా .2,845.12 కోట్లు లేదా నుంచి రుణం తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ పనులను ఈపీసీ విధానంలో నిర్వహించనున్నారు. ప్రాజెక్టు పర్యవేక్షణకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ నియామకానికి సర్కార్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని ఎమ్ఆర్‌డీసీఎల్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నాం

## ఖమ్మం పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం,జూలై9 :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రైతాంగానికి అవసరమైన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెంలో డిప్యూటీ సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చింతకాని మండలం జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ మంత్రులు అందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు. పదేళ్ల పాటు పాలించిన బీఆర్‌ఎస్ రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు కేవలం రెండున్నరేళ్లలో రూ.35 వేల కోట్లను రైతులకు అందజేసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కోసం పని చేస్తోందని స్పష్టం చేశారు. రైతుభరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో ఎనిమిది ఎకరాల చొప్పున పూర్తిస్థాయిలో అందరికీ రూ.8759 కోట్లు ఇచ్చామని వెల్లడించారు. రైతు ఆశీర్వాద సభలో మరో రూ.1900 కోట్లు రైతు భరోసాకు తొమ్మిది ఎకరాల నుంచి యాభై ఎకరాల వరకూ విడుదల చేయనున్నామని తెలిపారు. అన్నదాతలు రైతు ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మెగా రైతు మేళాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకరతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించడమే ఈ మెగా రైతు మేళా ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. మెగా రైతు మేళా ప్రాంగణం లోనే శుక్రవారం మధ్యాహ్నం రైతు ఆశీర్వాద సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ అభివృద్ధి చర్యలపై సీఎం రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జున సాగర్, ఎస్‌ఆర్‌ఎస్పీ, కడెం వంటి ప్రాజెక్టులు ఇప్పటికీ బలంగా ఉన్నాయని, బీఆర్‌ఎస్ నిర్మించిన ప్రాజెక్టుల పరిస్థితి రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాకు గత ప్రభుత్వాలు తగిన నీటి వనరులు అందించలేదని, ఆ విషయాన్ని చరిత్రతో సహా నిరూపిస్తామని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రజలను మాటలతో మోసం చేసే పార్టీ అని, 2023 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పార్టీ నేతలు జిల్లాల పర్యటనలు చేస్తూ విమర్శలు చేస్తున్నప్పటికీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవుతోందని, రైతులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ కాలంలో దిగుబడి వచ్చే పంటలు, ఆరుతడి పంటలు, పప్పుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టు, రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఆ నీరు ఇవాళ లేదా రేపటిలోగా వైరా రిజర్వాయర్‌కు చేరుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలోని మొక్కజొన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరడంతో రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్రం నుంచి అవసరమైన ఎరువులు సాధించామని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు టెక్నాలజీ వినియోగిస్తూ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అలాగే వర్షాల సమాచారాన్ని కూడా సాంకేతికత ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని వెల్లడించారు. సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం పనిచేయడం లేదని విమర్శించే వారికి లెక్కలతో సహా సమాధానం చెబుతా మని అన్నారు. రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని, రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటోందన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

## సిఎంతో చర్చిస్తానని డిప్యూటి సిఎం భట్టి హామీ

**ఖమ్మం,జూలై9 :** సొసైటీలతో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ గురువారం చింతకాని మండలం లచ్చగూడెంలో సమర్పించిన వినతిపత్రంపై భట్టి సానుకూలంగా స్పందించారు. శుక్రవారం జగన్నాథపురం లో నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి హాజరవుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని ఫెడరేషన్ ప్రతినిధులు కోరారు. దీనిపై స్పందించిన భట్టి విక్రమార్క.. సొసైటీల ద్వారా స్థలాల కేటాయింపులో న్యాయపరమైన చిక్కులు ఉన్నందున, వాటికి అతీతంగా వ్యక్తిగతంగా, బీపీఎల్ కోటా లేదా ఇతర విధానాల ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే మార్గాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రంలో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అధిక సంఖ్యలో జర్నలిస్టులు పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారని, తక్కువ వేతనాలతో అ÷-దదె ఇళ్లలో నివసిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గత, ప్రస్తుత ప్రభుత్వాల దృష్టికి పలుమార్లు విజ్ఞప్తులు చేయడంతో పాటు ఉద్యమాలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం వెలుగుమట్ల వీవీ పాలెం రెవెన్యూ పరిధిలో 23 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జీవో జారీ చేసినప్పటికీ, అది అమలుకు నోచుకోలేదని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కొన్ని న్యాయపరమైన సందిగ్ధతలు ఏర్పడినప్పటికీ, సొసైటీలతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగా ఇళ్ల స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి ఇప్పటికే హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

ఈ ప్రక్రియలో జాప్యాన్ని వీడి, జర్నలిస్టులకు ఏ ప్రాతిపదికన, ఎప్పటిలోగా ఇళ్ల స్థలాలు కేటాయిస్తారో నిర్దిష్టమైన గడువుతో ప్రకటించేలా ముఖ్యమంత్రితో చర్చించాలని ఉపముఖ్యమంత్రిని కోరారు.

వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మానుకొండ రవికిరణ్, జిల్లా కమిటీ సభ్యులు రాంపుడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మానేరు
జనత
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
శుక్రవారం 10 జూలై 2026



# కాంగ్రెస్ ఖేల్ ఖతం

సీఎం రేవంత్ సొంత సర్వేలోనే తేటతెల్లం

సగం పదవీకాలం పూర్తవడంతో పాలన, నాయకత్వంపై ముఖ్యమంత్రి విస్తృత సర్వే

ప్రజావ్యతిరేకత తీవ్రంగా ఉన్నట్లు వెల్లడి

ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే 78సీట్లతో బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

రెండు మీడియా సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ఇంటెలిజెన్స్ సంస్థలూ ఇదే స్పష్టంచేశాయి

మళ్లీ సీఎంగా కేసీఆరే రావాలంటున్నరు

జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలతో సమావేశంలో కేటీఆర్



**హైదరాబాద్, జూలై 9 :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయమైందని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే బీఆర్ఎస్సే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి సొంత సర్వేలోనే తేలిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కార్ సగం పదవీకాలం ముగిసిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి తన నాయకత్వం, పరిపాలనపై ఒక విస్తృత సర్వే చేయించుకున్నా రని, అందులో ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమైందని తెలిపారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ సుమారు 78 సీట్లతో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందని ఆ సర్వే తేల్చిందని వెల్లడించారు. రెండు మీడియా సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగాలు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలోనూ ఇదే అంశం వెల్లడైందని, ప్రజలు మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని కుంటున్నారని చెప్పారు. తన సొంత సర్వేతోపాటు పలు సర్వేల్లో వ్యక్తమైన ప్రజావ్యతిరేకతను చూసి తట్టుకోలేకనే ముఖ్యమంత్రి వారం రోజులుగా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. తన పరిపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకు అనేక అటెన్షన్ డైవర్షన్ పనులు చేస్తున్నారని, అందులో భాగంగానే కాళేశ్వరం మొదలు రైతుబంధు దాకా అన్నింటిపైనా అడ్డగోలుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ నివాసంలో జీహెచ్ఎంసీ పరిధిలోని పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలతో గురువారం ప్రత్యేక సమీక్ష సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రజలు కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని, బీజేపీకి అవకాశం ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. కాంగ్రెస్ పతనం దాదాపు ఖాయమైపోయిందని, జారుడుబండపైన ఉన్న ఆ పార్టీ ఇక పుంజుకొనే అవకాశమే లేదని విమర్శించారు.

### ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టండి

రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(సర్) కార్యక్రమంపై బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం, ఎన్నికల సంఘం నియమించిన బీఎల్‌వోలకు సరైన శిక్షణ, వసతులు లేక ఈ ప్రక్రియ అత్యంత మందకొడిగా సాగుతున్నదని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ, వాటిలో ఓటర్ల నమోదు అంశాలపై సరైన అవగాహన లేకుండానే కేటాయించారని కిందిస్థాయి నుంచి పార్టీ వర్గాలు చెప్తున్నారని పేర్కొన్నారు. గతంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సమయంలో భారీగా దొంగ ఓట్లు, డబుల్ ఓట్లు బయటపడిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీలు దొంగ ఓట్లను చేర్చేందుకు, బీఆర్ఎస్ మద్దతుదారుల ఓట్లను తొలగించేందుకు ప్రయత్నించే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. 'ఒక వ్యక్తికి ఒకే ఓటు' అనే రాజ్యాంగ స్ఫూర్తితో దొంగ ఓట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉన్నదని సూచించారు. హైదరాబాద్ పరిధిలోని స్థానిక ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు బూత్ లెవల్ ఏజెంట్లు(బీఎల్ఏ) సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను పార్టీ తరఫున ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తున్నట్టు చెప్పారు. సమావేశంలో హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఖాతాలోని 1400 కోట్లు పంచాలి

అమరుల కుటుంబాలకు పంచి నిజాయితీ చాటాలి

టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత డిమాండ్

**భద్రాద్రికొత్తగూడెం,జూలై9 :** బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ.1,400 కోట్లు అమరుల కుటుంబాలకు పంచాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆ డబ్బు క్విడ్ ప్రోకో ద్వారా వచ్చింది కాదా?అని ప్రశ్నించారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెంలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మా పార్టీతో భయం లేదంటూనే ఈసీకి వెయ్యికి పైగా ఫిర్యాదులు ఇచ్చారు. టీఆర్ఎస్ పేరు నాకు రాకుండా కుట్రలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి నీతినియమాలు అంటూ ఏమీ లేవా? తల్లి, చెల్లి అనే సభ్యత మరిచి పార్టీ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. నా కంఠంలో ప్రాణముండగా మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లను. నా పోరాటాలు ప్రజల్లోకి వెళ్లకుండా కాంగ్రెస్, భాజపా చేతులు కలిపాయని ఆరోపించారు. ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు క్విడ్ ప్రోకో కింద కేటీఆర్ అక్రమ పర్మిషన్లు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో హరీశ్‌రావు అనకొండ. బీఆర్ఎస్ పార్టీ ఇంకా ఆయన్నే ముందు పెడుతోంది. ఆ పార్టీ ఈ జన్మలో బాగుపడదు.. అధికారంలోకి రాదు. పెద్దాయనకు మరకలు అంటించిన ఆయనకు 3 నెలలు మంత్రి పదవి కావాలంట. కేటీఆర్ ఇటీవల రూ.188 కోట్లతో ఓ ఇంగ్లిష్ పత్రిక కొన్నారు. ఫీనిక్స్ సంస్థకు రూ.80వేల కోట్ల విలువైన భూముల కట్టబెట్టారు. ఆ సంస్థ రూ.33 లక్షల టన్నుల కలప కొట్టేస్తోందని కవిత ఆరోపించారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి

20 నుంచి గోదావరిఖనిలో నిరాహార దీక్షకు కవిత నిర్ణయం

**భద్రాద్రికొత్తగూడెం,జూలై9 :** తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఏరియాలోని పీవీకే5 భూగర్భగనిని సందర్శించారు. గని ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. 'సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 20 నుంచి గోదావరిఖనిలో నిరాహార దీక్ష చేపడతాం. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలి. కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర శాసన సభలో నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా తీర్మానం చేయించాలి. కార్మికులకు హెచ్ఎంఎస్ ఎప్పుడూ అండగా ఉంటుంది. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాల్సి ఉండగా.. నామమాత్రపు జీతాలు ఇస్తున్నారని కవిత మండిపడ్డారు.

# సింగరేణిని నిర్వీర్యం చేస్తున్న బిజెపి, కాంగ్రెస్‌లు

సింగరేణి ఆరోపణలపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోదు

మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేతలు కొప్పుల, బాల్క సుమన్ విమర్శలు

**హైదరాబాద్,జూలై9 :** సింగరేణిలో రాష్ట్రప్రభుత్వం వాటా 51 శాతం.. కేంద్ర ప్రభుత్వ వాటా 49 శాతం ఉందని.. బీజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణిని నిర్వీర్యం చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో సింగరేణిని లాభాల బాట పట్టించాం.. సింగరేణిలో కారుణ్య నియామకాలను కేసీఆర్ ఇచ్చారు.. జీవో 76 క్రింద వేలాది కుటుంబాలకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో కేసీఆర్ కృషి ఉంది. గనుల వేలానికి సంబంధించిన ఎంఎంటీఆర్ బిల్లును నేను ఎంపీగా వ్యతిరేకించా..బీఆర్ఎస్ ఆ చట్టానికి వ్యతిరేకంగా లోక్‌సభ నుంచి వాకౌట్ చేసింది.. సింగరేణిని వేలం పాట పెడితే సింగరేణి నష్టపోతుందని ఆనాడే రాజ్యసభలో మా పార్టీ తరపున ఆనాడు కేశవరావు మాట్లాడిండు. సింగరేణి బొగ్గు బావులను వేలం వేయొద్దని ప్రధాని మోడీకి కేసీఆర్ లేఖ రాశారు. కేసీఆర్ నాయకత్వంలో సింగరేణిని సిరుల గనిగా ఉంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణిలో కుంభకోణాలకు అడ్డాగా మారిపోయిందని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ తో టెండర్ లో కుంభకోణం చేశారు. 42 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు 16 వందల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో సింగరేణిలో మొత్తం 16 వేల కోట్ల కుంభ కోణాలు జరిగాయన్నారు. మా నాయకుడు హరీష్ రావు బొగ్గు నిల్వల చూసేందుకు వెళ్తే పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ వచ్చిన తరువాత సింగరేణిలో డీజిల్ కుంభకోణానికి తెరలేపారు. పంపకాల విషయంలో ముఖ్యమంత్రి మంత్రుల మధ్య పంచాయతీ రావడంతో ,ఆ తర్వాత నైని బొగ్గు బ్లాక్ టెండర్ ను రద్దు చేశారు .బడే బాయ్, చోటే బాయ్ మధ్యలో మిడిల్ బాయ్ కిషన్ రెడ్డి .అందరు కలిసి సింగరేణిని ముంచుతున్నారని ఫైర్ అయ్యారు. తాడిచర్ల బొగ్గు బ్లాక్ 2ను సాధించామని బీజేపీ, కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటున్నారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే ఆగమేఘాల మీద కేంద్ర బృందాన్ని పంపారు. సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలపై కేంద్ర బృందం ఎందుకు రావడం లేదు. ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి సింగరేణిలో వందల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడుతున్నారు. ఆధారాలతో సహా మా నాయకుడు హరీష్ రావు సింగరేణి కుంభకోణం బయటపెడితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డి బాయి బాయి అందుకే సింగరేణిలో కుంభకోణాలకు పాల్పడుతున్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి కిషన్ రెడ్డికి ఎందుకు కనిపించడం లేదు. అన్ని ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులను సింగరేణి సంస్థకే అప్పగించాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఓపెన్ కాస్ట్ బొగ్గు బ్లాక్ లను నామినేషన్ పద్ధతిలో సింగరేణికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.

# స్పీకర్, మండలి చైర్మన్‌తో సిఎస్ భేటీ

**హైదరాబాద్,జూలై9 :** తెలంగాణ నూతన సీఎస్ సంజయ్ జాజు గురువారం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌లను వారివారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్‌కు, అసెంబ్లీ స్పీకర్‌కు సీఎస్ పుష్పగుచ్ఛం అందజేసి ,శాలువాతో సత్కరించారు. అనంతరం వారు సీఎస్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సెక్రెటరీ డాక్టర్ నరసింహా చార్యులు , వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య తదితరులు పాల్గొన్నారు.



# తాడిచర్ల-2 కేటాయింపు కిషన్ రెడ్డి కృషి ఫలితమే

యూపిఏ హయాంలో కేటాయింపు అవాస్తవం

భట్టి వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి ఎమ్మెల్యే పాయల శంకర్



**న్యూఢిల్లీ,జూలై9 :** తాడిచర్ల-2 గని కేటాయింపు పూర్తిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషి ఫలితమేనని ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్అన్నారు.యూపీఏ-2 ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ తాడిచర్ల-2 బొగ్గు గనిని సింగరేణికి కేటాయించలేకపోయిందని విమర్శించారు. సింగరేణికి మీరేం చేశారని భట్టి విక్రమార్కను ప్రశ్నించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బిడ్డగా, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోదీని ఒప్పించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ గనిని సింగరేణికి కేటాయింపునకు కృషి చేశారని పేర్కొన్నారు. తాడిచర్ల గని కేటాయింపును సింగరేణి కార్మిక సంఘాలు స్వాగతిస్తూ ప్రధాని మోదీ, కిషన్ రెడ్డికి పాలాభిషేకాలు చేస్తున్నాయని తెలిపారు. కార్మికుల్లో వ్యక్తమవుతున్న ఆనందాన్ని, బీజేపీకి వస్తున్న ప్రజాదరణను కాంగ్రెస్ సహించకలేకపోతోం దన్నారు. సింగరేణి ఆర్థిక పరిస్థితిపై కూడా పాయల శంకర్ తీవ్ర విమర్శలు చేశారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిపై రూ.32 వేల కోట్ల బకాయిలు మోపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో రూ.22 వేల కోట్ల బకాయిలు పెట్టిందని అన్నారు. మొత్తం రూ.55 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ఈ రెండు పార్టీల నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయిలను ఎప్పుడు, ఎలా చెల్లిస్తుందో స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని తెలిపారు. సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉందని, సంస్థ వ్యవహారాల్లో కేంద్రం మరింత చురుకుగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన 51 శాతం వాటా పేరుతో సింగరేణి నిధులను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. బంగారు గనిలాంటి సింగరేణిని చీకట్లోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి కేంద్రం పూర్తి స్థాయిలో జోక్యం చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాల తో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు.

# మందల సామేలుకు వ్యతిరేకం కాదు

ఇద్దరం కూడా కాంగ్రెస్ కార్యకర్తల సపోర్ట్‌తో గెలిచాం

పార్టీ నియామకాల అంశాన్ని పిసిసి దృష్టికి తీసుకెళ్లా

భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జూలై9 :** మందల సామేలుకు నేను వ్యతిరేకం కాదు..ఆయన తీసుకున్న నిర్ణయాలను కూడా వ్యతిరేకించడం లేదు..ఇద్దరం కూడా కాంగ్రెస్ కార్యకర్తల సపోర్ట్‌తో గెలిచాం. పార్టీ నియామకాల అంశాన్ని పిసిసి దృష్టికి తీసుకెళ్లానని, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిణామాలపై చామల కిరణ్ రెడ్డి స్పందించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. గురువారం ఎంపీ చామల మీడియాతో మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య మనస్పర్ధలు వచ్చినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. ఎమ్మెల్యే మందుల సామేల్‌కు, ఎంపీగా తనకు ఎలాంటి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేదని, అయినా కాంగ్రెస్ కార్యకర్తలు అక్కున చేర్చుకుని గెలిపించారన్నారు. 'నేను ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వ్యతిరేకం కాదు. నేను తుంగతుర్తి నియోజకవర్గంలో మండల అధ్యక్ష పదవికి, పీఏసీఎస్ చైర్మన్ పదవికి, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ప్రమోట్ చేయలేదు. కార్యకర్తల అభిప్రాయం మేరకు ఎవరిని కోరుకుంటే వారికే పదవులు ఇద్దామని మందుల సామేల్‌తో చెప్పాను. మందుల సామేల్ తీసుకునే నిర్ణయానికి నేను వ్యతిరేకం కాదు. నేను విదేశాల్లో ఉన్నప్పుడు మండల అధ్యక్షులను ప్రకటించారు. దీనిపై నాకు కాంగ్రెస్ కార్యకర్తలు ఫోన్ చేశారు. ఇదే అంశాన్ని నేను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకువెళ్లాను. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత మండలం తిరుమలగిరి, నా సొంత మండలం శాలి గౌరారం తుంగతుర్తి లోనే ఉన్నాయి. సూర్యాపేట, యాదాద్రి, భువనగిరి డీసీసీ అధ్యక్షులు, పార్లమెంట్ అబ్జర్వర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తామని చెప్పాను. మండల స్థాయిలో కార్యకర్తలు.. ఎవరికి ఎక్కువగా మద్దతు ఇస్తే వారికే అవకాశం ఇద్దాం. పదవుల కోసం రో÷-డడెక్కి కొట్టుకుంటే ప్రజల్లో చులకన అవుతాము. తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ కేడర్ సమన్వయం పాటించాలి. మనకు పదవులు వచ్చాయి. మన గెలుపు కోసం పని చేసిన కేడర్‌ను పట్టించుకోవాలి. ప్రజలు నమ్మకంతో మమ్మల్ని గెలిపించారు. అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మాపైన ఉంది' అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు.

# ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నిజాజామాబాద్,జూలై9 : నిజామాబాద్ నగరంలోని వినాయక నగర్ ప్రాంతంలో ఓ వ్యక్తి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం వెలుగు చూసింది. స్థానిక పాత హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసముండే ఎం జగదీష్ (60) అనే వ్యక్తి గత రెండు రోజులుగా ఇంటి తలుపులు తెరవకపోవడంతో ఇంట్లోంచి దుర్వాసన వస్తుందని స్థానికులు తెలిపారు. ఈ విషయాన్ని చుట్టుపక్కల వారు డయల్ 100కు ఫోన్ చేసి సమాచామందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.పాత హౌసింగ్ బోర్డ్ కాలనీలోని, బ్లాక్ నెంబర్ 13/2లో పై అంతస్తులు ఉండే జగదీష్ ఇంటి తలుపులను లోబడి నుండి పెట్టుకొని ఉండడంతో పోలీసులు స్థానికుల సహాయంతో డోర్లను తెరిచి చూశారు. ఆ ఇంట్లో మొదటి గదిలో ఆయన ఫ్యాన్ కు ఉరివేసుకొని వేలాడుతూ ఉండడాన్ని పోలీసులు గుర్తించారు. మృతుడి భార్య గత కొంత గీతం చనిపోవడం, అప్పటినుండి ఆయన ఇంట్లో ఒంటరిగానే ఉంటున్నట్లు చుట్టుపక్కల వారు తెలిపారు. ఆయన ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని మృతుడి తమ్ముడైన మహేందర్‌కు పోలీసులు ఫోన్ చేసి సమాచారమందించారు. అయితే ఇంట్లో ఒంటరిగా ఉంటున్న ఆయన ఆత్మహత్యకు పాల్పడాల్సిన అవసరం ఏమిటన్న విషయం తెలియ రాలేదు. మృతుడి తమ్ముడి ఫిర్యాదు మేరకు నాలుగో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఇండో-పాక్ యుద్ధం ఆపింది నేనే

## 11 యుద్ధ విమానాలు కూలిపోయాయి

## మరోసారి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య



**వాషింగ్టన్:** భారత్-పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపింది తానేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఆ సమయం లో 11 జెట్ విమానాలను కూల్చివేశారని కూడా పేర్కొన్నారు. భారత్ ప్రకటించిన నాలు గు రోజుల ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇది జరిగిందని తెలిపారు. ఎయిర్ ఫోర్స్ వన్లో మాట్లాడుతూ ఎనిమిది యుద్ధాలు ఆపానని, వాటిలో భారత్-పాకిస్తాన్ యుద్ధం కూడా ఉందని, నోబెల్ శాంతి బహుమతి తనకు రావాల్సిందని చెప్పారు. ఇండో-పాక్ యుద్ధం అణు యుద్ధంగా మారేదని ట్రంప్ అన్నారు. పాకిస్తాన్ ప్రధాని షెహిబాజ్ షరీఫ్ తనకు కృతజ్ఞతలు తెలిపి లీ కోట్ల నుంచి 5 కోట్ల మంది ప్రజల ప్రాణాలు కాపాడారని కొనియాడారని ట్రంప్ చెప్పారు. వివరాలు ఇవ్వకుండానే 11 విమానాలు కూలిపోయాయని తెలిపారు. ఆ విమానాలు ఏ దేశానికి చెందినవో లేదా రెండు దేశాల మొత్తం నష్టమా అని స్పష్టం చేయలేదు. భారత్ మాత్రం ఏ మూడవ పక్షం జోక్యం లేదని స్పష్టం చేసింది. ఎఫ్-16లు సహాపాకిస్తాన్ సైనిక విమానాలు డజనుకి పైగా ధ్వంసమయ్యాయని ప్రకటించింది

# ట్రంప్ మెడకు లైంగిక వేధింపుల కేసు

## దోషిగా తేల్చిన అమెరికా ఫెడరల్ కోర్టు

## కాలమిస్టు జీన్ క్యారల్‌కు 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశం

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరో న్యాయపరమైన ఎదురుదెబ్బ తగిలింది. లైంగిక వేధిపుల కేసులో ట్రంప్‌ను అమెరికా ఫెడరల్ కోర్టు దోషిగా తేల్చింది. రచయిత్రి, మాజీ కాలమిస్టు జీన్ క్యారల్‌కు 5 మిలియన్ అమెరికన్ డాలర్లు అంటే దాదాపు రూ.47 కోట్లు చెల్లించాలని అమెరికా ఫెడరల్ కోర్టు ఆదేశించింది. 2023లో విచారణ జరిపిన జ్యూరీ, ట్రంప్ లైంగిక దాడికి పాల్పడినట్లు, అనంతరం క్యారల్ పరువును దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసినట్లు తేల్చింది. దీంతో 5 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించాలని అప్పుడే తీర్పు వెలువరించింది. లైంగిక దాడికి గాను 2 మిలియన్ డాలర్లు, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలకు గాను 3 మిలియన్ డాలర్లు నష్టపరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ మే 2023లో కోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై ట్రంప్ చేసిన అప్పీలును విచారించడానికి గత వారం అమెరికా సుప్రీంకోర్టు నిరాకరించింది. 1996లో న్యూయార్క్‌లోని ఒక డిపార్ట్‌మెంట్ స్టోర్‌లోని డ్రెస్సింగ్ రూమ్‌లో తనపై ట్రంప్ లైంగిక దాడి చేశారని క్యారల్ ఆరోపించారు. ఆ విషయాన్ని 2019లో ప్రచురితమైన ఓ పుస్తకంలో క్యారల్ రాశారు. ఆ ఆరోపణలు పూర్తిగా కల్పితమని, క్యారల్ ఒక పిచ్చిదని ట్రంప్ కొట్టిపడేశారు. కాగా, ఇది ట్రంప్‌నకు సంబంధించిన ఏకైక సివిల్ కేసు కాదు. 2024లో పరువు నష్టం కేసులో క్యారల్‌కు అదనంగా 83.3 మిలియన్ డాలర్లు చెల్లించాలని మరో జ్యూరీ తీర్పు ఇచ్చింది. ఆ కేసు కూడా ప్రస్తుతం న్యాయపరమైన ప్రక్రియలో కొనసాగుతోంది.

# హెచ్1బీ, గ్రీన్‌కార్డ్ మరింత కఠినం

## అమెరికా ఇమ్మిగ్రేషన్ నిబంధనల్లో భారీ మార్పులు

## ఆగస్టు నుంచి కొత్త రూల్స్..

## భారతీయ విద్యార్థులు, ఉద్యోగులకు కష్టాలే

**న్యూఢిల్లీ, జూన్ 9:** తమ దేశంలోకి వలసదారుల రాకను నియంత్రిస్తున్న అమెరికా సర్కార్.. ఇప్పుడు మరిన్ని ఆంక్షలతో ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కఠినతరం చేస్తోంది. హెచ్1బీ, స్టూడెంట్ వీసా, గ్రీన్‌కార్డు ప్రాసె స్‌ను కఠినం చేస్తూ కొత్త రూల్స్ ప్రతిపాదించింది. దీంతో విదేశీ నిపుణులు, విద్యార్థులు, కంపెనీలకు కష్టాలు పెరగనున్నాయి. ముఖ్యంగా అమెరికాకు వలస వెళ్లే వారిలో ఎక్కువగా ఉండే భారతీయులకు ప్రతిపాదిత నిబంధనలు చిక్కులు తెచ్చిపెట్టనున్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్), కార్మిక, విదేశాంగ శాఖల ఏకీకృత నియంత్రణ అజెండాలో భాగంగా ఆ నిబంధనలు తయారు చేశారు. ఇప్పటి వరకు అవి అమల్లోకి రాకపోయినా, వాటి ఉద్దేశం మాత్రం స్పష్టంగా వెల్లడైంది. ఆ నిబంధనలు అమలైతే, అర్హత ప్రమాణాలు కఠినమవుతాయి. అలాగే పేపర్ వర్క్ పెరుగుతుంది. విదేశీ ఉద్యోగులను తెచ్చుకునే కంపెనీలపై నిశిత పరిశీలన ఉంటుంది. వారి కి ఖర్చులు కూడా తలకుమించిన భారమవుతాయి. ఈ కొత్త నిబంధనల ప్రభావం ఎక్కువగా హెచ్1బీపై పడనుంది. ప్రస్తుతం ఈ వీసాపై ఏటా 85 వేల విదేశీ ఉద్యోగులను తీసుకొచ్చి అమెరికా కంపెనీలు నియమించుకుంటున్నాయి. ఆగస్టు నెలలో డీహెచ్ఎస్ తీసుకొచ్చే ఓ కొత్త నిబంధన ద్వారా హెచ్1బీ ప్రోగ్రామ్‌లో మార్పులు రానున్నాయి. ప్రస్తు తం వర్సిటీలకు, పరిశోధన సంస్థలకు ఉన్న మినహాయింపులు ఇకపై పరిమితం అవుతాయి. థర్డ్ పార్టీ క్లయింట్ సైట్ల ద్వారా హెచ్1బీ వర్కర్లను నియమించుకునే కంపెనీలకు నిబంధనలు కూడా కఠినం కానున్నాయి. ఈ థర్డ్ పార్టీ ప్లేస్‌మెంట్ విధానాన్ని భారతీయ ఐటీ, కన్సల్టింగ్ కంపెనీలు ఎక్కువగా వినియోగిస్తాయి. ఇకపై వీరు నియమించుకునే ఉద్యోగి ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉన్నాడని పేపర్లతో పాటు రుజువు చేయాల్సి ఉంటుంది.

# మరోమారు కలవర పెడుతున్న కోవిడ్

## రాజంపేటకు చెందిన వ్యక్తి కోవిడ్‌తో మృతి

## అప్రమత్తం అయిన వైద్యారోగ్య శాఖ

**తిరుపతి,జూలై9 :** కోవిడ్ మరోమారు కలవర పెడుతోంది. కడప జిల్లా రాజంపేటకు చెందిన ఒక వ్యక్తి(52) కొవిడ్ కారణంగా చనిపోవడంతో వైద్యశాఖ అప్రమత్తమైంది. అన్ని జిల్లాల్లో ఆరా తీయగా కడప, తిరుపతి జిల్లాల్లో 5 కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదైనట్టు గుర్తించింది. దీంతో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (డీఎంఈ) రాష్ట్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు లేఖలు రాశారు. కొవిడ్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్న ఐసోలేషన్ బెడ్లు, ఐసీయూ పడకలు, ఆక్సిజన్ సౌకర్యం, వెంటిలేటర్లు, మందులు, ర్యాపిడ్ కిట్లు, అంబులెన్స్ వంటి వైద్య సిబ్బంది వివరాలతో నివేదిక పంపాలని ఆదేశించారు. ఇటీవల నమోదైన కేసుల నేపథ్యంలో అవసరమైతే వెంటనే చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులకు సూచించినట్టు సమాచారం.కడప జిల్లా రాజంపేటకు చెందిన ఒక వ్యక్తి (52) తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ గత నెల 24న వేలూరు సీఎంసీలో చికిత్స నిమిత్తం చేరారు. నిమోనియా వ్యాధిని గుర్తించారు. అనుమానంతో కొవిడ్ పరీక్ష చేయగా 26వ తేది పాజిటివ్ వచ్చింది. చికిత్స పొందుతూ 28న మృతిచెందడంతో వైద్యశాఖ అప్రమత్త మైంది. కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదైన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని డీఎంఈ ఆదేశిచ్చారు. రుయాలో కొవిడ్ ఐసోలేషన్ వార్డు ఏర్పాటుచేశాం. కొవిడ్ టెస్ట్ కిట్లు, సిబ్బంది, అవసరమైన మందులతో సిద్ధంగా ఉన్నాం. రుయాలో ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదుకాలేదు. ప్రస్తుతం నమోదైన కేసుల్లో తీవ్రమైన లక్షణాలు లేవని, అయినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని భావిస్తున్నాం. కరోనాతో గతంలో లాగా భయపడాల్సిన పనిలేదు. వాతావరణంలో మార్పుల కారణంగా రోగనిరోధక శక్తి తగ్గినవారు అశ్రద్ధ చేయకూడదు. జ్వరం, దగ్గు, గొంతునొప్పి వంటి లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. వృద్ధులు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

# చారిత్రాత్మక ఒప్పందాలు

**ద్వైపాక్షిక భాగస్వామ్యమే కీలకం**

**పలు ఒప్పందాలపై భారత్-ఆస్ట్రేలియా సంతకాలు**

**అణుశక్తి, సముద్ర భద్రత, రక్షణ, కీలక ఖనిజాల రంగాల్లో సహకారానికి రోడ్‌మ్యాప్**

**ప్రపంచవ్యాప్తంగా సిందూర్ ప్రకంపనలు**

**ఉగ్రవాదంపై పోరాటం ఉమ్మడిది... మన సంకల్పం అచంచలమైనది**

**ఉద్రిక్తతలు, సంఘర్షణలను చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోగలం**

**మెల్బోర్న్ మీట్లో ప్రధాని మోడీ**



**మెల్బోర్న్:** శాంతియుత, స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణంలో ద్వైపాక్షిక భాగస్వామ్యమే కీలకమని భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ పునరుద్ఘాటించారు. పౌర అణుశక్తి, సముద్ర భద్రత, కీలక ఖనిజాలు, సైబర్ సాంకేతికత, సరఫరా గొలుసులు, రక్షణ రంగాలకు సంబంధించిన పలు చారిత్రాత్మక ఒప్పందాలపై గురువారం ఇరు దేశాలు సంతకాలు చేశాయి. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఇండోనేషియా నుంచి ఆస్ట్రేలియాకు చేరుకున్న ప్రధాని మోదీ, గురువారం ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం రక్షణ, భద్రత, ఇంధన సహకారం, సైబర్ భద్రత, కీలక సాంకేతికతలు, సరఫరా గొలుసుల అభివృద్ధికి సంబంధించిన సంయుక్త ప్రకటనలు, రోడ్‌మ్యాప్‌ను విడుదల చేశారు.

## ఉగ్రవాదంపై పోరాటం ఉమ్మడి బాధ్యత

ఉగ్రవాదం ఒక్క దేశానికే కాకుండా యావత్ మానవాళికి తీవ్రమైన సవాలని ప్రధాని మోదీ అన్నారు. ఉగ్రవాద శిబిరాలపై నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపించిందని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్, ఆస్ట్రేలియా సంకల్పం అచంచలమని, ఈ రంగంలో పరస్పర సహకారం మరింత బలోపేతమవుతోందని తెలిపారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొంటున్న ఉద్రిక్తతలు, సంఘర్షణలను చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## మోదీ విజనరీ నాయకుడు: అల్బనీస్

ద్వైపాక్షిక సమావేశాల అనంతరం ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, ప్రధాని మోదీని "విజనరీ లీడర్"గా అభివర్ణించారు. ప్రపంచానికి స్ఫూర్తినిచ్చే నాయకుడిగా ప్రశంసించారు. భారత్--ఆస్ట్రేలియా ఆర్థిక, వ్యూహాత్మక భాగస్వామ్యం గతంలో ఎన్నడూ లేనంతగా బలపడిందని అన్నారు. 'ఆస్ట్రేలియా, భారత్ కలిస్తే 1o1 రెండు కంటే ఎక్కువ" అని అల్బనీస్ వ్యాఖ్యానించగా, "భారతదేశంలో అది 11 అవుతుంది" అంటూ మోదీ చమత్కరించారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఆరేళ్లు పూర్తయ్యాయని అల్బనీస్ పేర్కొన్నారు.

మూడు పురాతన కళాఖండాలు భారత్‌కు తిరిగి పరస్పర న్యాయ సహాయ ఒప్పందం కింద తమిళనాడు ఆలయాల నుంచి దొంగిలించబడిన మూడు పురాతన కళాఖండాలను ఆస్ట్రేలియా భారత్‌కు తిరిగి అప్పగించనుంది. వీటిలో చోళుల కాలానికి చెందిన ఆరు తలల కార్తికేయ విగ్రహం, నంది విగ్రహం, 14వ శతాబ్దానికి చెందిన త్రిశూలం ఉన్నాయి. ఇవి తిరిగి భారత్‌కు రావడం దేశ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో కీలక ఘట్టంగా నిలుస్తుందని ఇరు దేశాలు పేర్కొన్నాయి.

## పౌర అణుశక్తి ఒప్పందం

పౌర అణుశక్తి ఒప్పందం ప్రకారం భారత అణు విద్యుత్ ప్రాజెక్టులకు అవసరమైన యురేనియంను ఆస్ట్రేలియా సరఫరా చేయనుంది. ఈ ఒప్పందం భారత స్వచ్ఛ ఇంధన లక్ష్యాలకు కొత్త ఊతమివ్వడంతో పాటు, శాంతియుత అవసరాల కోసం యురేనియం ఎగుమతులకు మార్గం సుగమం చేస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. అలాగే ప్రతిపాదిత సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం, ద్వైపాక్షిక పెట్టుబడుల రక్షణ ఒప్పందాన్ని వేగంగా పూర్తి చేయాలని ఇరు దేశాలు నిర్ణయించాయి.

## కీలక ఖనిజాల కారిడార్ - రక్షణ సహకారానికి ఊతం

కీలక ఖనిజాల కారిడార్ ఏర్పాటు ద్వారా స్వచ్ఛ ఇంధన రంగంలో పరస్పర సహకారాన్ని విస్తరించాలని నిర్ణయించారు. అలాగే సైబర్ భద్రత, కీలక సాంకేతికతలు, సరఫరా గొలుసుల బలోపేతానికి కొత్త భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. ఇండో--పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని ఇరు దేశాలు అంగీకరించాయి. ఇండియా--ఆస్ట్రేలియా డిఫెన్స్ ఇన్నోవేషన్ కారిడార్ ద్వారా రక్షణ రంగంలోని స్టార్టప్‌లు, పరిశ్రమలను అనుసంధానించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మోదీ తెలిపారు. భారత్--ఆస్ట్రేలియా సముద్ర భద్రతా సహకార రోడ్‌మ్యాప్ ఇండో--పసిఫిక్ ప్రాంతంలో ఉమ్మడి ప్రయత్నాలకు కొత్త ఊపునిస్తుందని పేర్కొన్నారు. ఓడల నిర్మాణం, మరమ్మత్తు, నిర్వహణ రంగాల్లో కూడా కలిసి పనిచేయనున్నట్లు వెల్లడించారు.

# నదిలో కొట్టుకుపోయిన 3వేల గ్యాస్ సిలిండర్లు

## మహారాష్ట్ర రాయ్‌గడ్ జిల్లా పాతాళగంగలో ఘటన



**ముంబై, సూరత్, డెహ్రాడూన్, జూలై 9:** మహారాష్ట్రలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు గురువారం కూడా కొనసాగాయి. పలు చోట్ల నష్టాలను మిగిల్చాయి. వరదల కారణంగా రాయ్‌గడ్ జిల్లాలో ఏకంగా 3వేల గ్యాస్ సిలిండర్లు పాతాళగంగ నదిలో కొట్టుకుపోయాయి. హెచ్‌పీసీఎల్ కంపెనీకి చెందిన పాతాళగంగ ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంటు ప్రహరీ కూలి వరద నీరు ప్రవేశించడంతో అందులోని సిలిండర్లన్నీ నదిలోకి, సమీపంలోని ఖర్పుడ మడుగులోకి కొట్టుకుపోయాయి. వీటిలో కొన్ని ఖాళీవికాగా, గ్యాస్‌తో నింపినవి కూడా ఉన్నాయి. గుజరాత్‌లోనూ కొద్దిరోజులుగా భారీ వర్షాలు నష్టాలు కలిగిస్తున్నాయి. ఒక్క సూరత్ జిల్లాలోనే ఇప్పటివరకు 17 మంది మరణించారు. సూరత్ నగరంలో గురువారం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఉత్తరాఖండ్‌లో 24 గంటలుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో ఏడు జిల్లాల్లో రెడ్ అలెర్ట్ ప్రకటించారు. కొండచరియలు కూలిన కారణంగా 107 మార్గాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

# బిఆర్ఎస్ రాజ్యసభ నేతగా వద్దిరాజు

## సురేశ్ రెడ్డి పదవీకాలం ముగియడంతో కెసిఆర్ నిర్ణయం

**హైదరాబాద్,జూలై9 :** రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఫ్లోర్ లీడర్ గా నియమితులయ్యారు. రాజ్యసభ సభ్యుడుగా, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కేఆర్ సురేష్ రెడ్డి పదవీకాలం ముగియడంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్రను ఫ్లోర్ లీడర్‌గా నియామకం పట్ల తెలంగాణ మున్నూరు కాపు సంఘం నాయకులు పార్టీ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వద్దిరాజు నియామకం బీసీల, తెలంగాణ హక్కుల సాధనలో కీలకంగా మారుతారని సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ అన్నారు. వద్దిరాజు రవిచంద్ర సేవలను గుర్తించి కీలకమైన బాధలు అప్పగించిన కేసీఆర్‌కు మున్నూరు కాపు సమాజం కృతజ్ఞతలు తెలుపుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన రాజ్యాంగపరమైన హక్కుల సాధనలో వద్దిరాజు కృషి మరింత పెరగడానికి అవకాశం దక్కిందని పేర్కొన్నారు.

# పరస్పర దాడులు ఉధృతం!

**ఇరాన్ మౌలిక సదుపాయాలపై అమెరికా టార్గెట్**

**ఇరాన్‌లో 2 రోజుల్లో 14 మంది మృతి**

**బహ్రెయిన్, కువైట్, ఖతార్‌లలోని అమెరికా స్థావరాలపైకి ఇరాన్ డ్రోన్లు, క్షిపణులు**



**వాషింగ్టన్/దుబాయ్/న్యూఢిల్లీ, జూలై 9:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ పెరుగుతున్నాయి. అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు ఉధృతమవుతున్నాయి. గత రెండు రోజుల్లో అమెరికా దాడుల్లో ఇరాన్‌లో 14 మంది మృతిచెందారని, 78 మంది గాయపడ్డారని ఇరాన్ ఆరోగ్యశాఖ గురువారం వెల్లడించింది. గురువారం తెల్లవారుజామున ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై అమెరికా వైమానిక దళం క్షిపణులు, బాంబులు వేసింది. హోర్ముజ్ జలసంధికి సమీపంలోని ఇరాన్ తీర ప్రాంత పట్టణాలపై, పలు కీలక మౌలిక సదుపాయాలపై దాడులు చేసింది. కీలకమైన చబహార్ పోర్టు, ఇరాన్‌లోని ఏకైక అణు విద్యుత్ కేంద్రం బుషెహర్ ప్లాంటుపై అమెరికా క్షిపణులు వేసిందని ఇరాన్‌కు చెందిన అల్ మెహర్ వార్తా సంస్థ వెల్లడించింది. అణు ప్లాంటు ఆవరణలోని ఒక భవనం దెబ్బతిన్నదని.. రియాక్టర్ ఉన్న ప్రధాన భవనానికి ఎలాంటి నష్టం జరగలేదని, అణుధార్మికత (రేడియేషన్) ఏదీ వెలువడటం లేదని అధికారులు తెలిపారని పేర్కొంది. గొలెస్తాన్ ప్రావిన్స్‌లో ఒక రైల్వే బ్రిడ్జిని, ఖమేనీ అంత్యక్రియలు జరుగుతున్న మషాద్ నగరానికి వెళ్లే మార్గంలోని రెండు రోడ్డు వంతెనలు అమెరికా వైమానిక దాడుల్లో ధ్వంసమైనట్టు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) వెల్లడించింది. కాగా, ఇరాన్‌లో 90 లక్ష్యాలపై దాడులు చేసినట్టు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది.

## దాడులు ఉధృతం చేసిన ఇరాన్..

బహ్రెయిన్, కువైట్, ఖతార్‌తోపాటు జోర్డాన్ వైపు కూడా ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించింది. గురువారం బహ్రెయిన్‌లో ప్రజలను హెచ్చరిస్తూ పలుమార్లు సైరన్లు మోగాయి. తమ వైపు వచ్చిన పలు ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను కూల్చేశామని ఆ దేశ అధికారులు తెలిపారు. ఇక గురువారం తమవైపు దూసుకొచ్చిన పది డ్రోన్లు, మూడు బాలిస్టిక్ క్షిపణులు, ఒక క్రూయిజ్ క్షిపణిని గగనతల రక్షణ వ్యవస్థలతో అడ్డుకున్నామని కువైట్ ప్రకటించింది. వాటి శకలాలు పడటంతో పలుచోట్ల పేలుళ్లు జరిగాయని, ఒకరు గాయపడ్డారని తెలిపింది.

# నాలుగో టీ20లోనూ భారత్ చిత్తు

## కెప్టెన్ అయ్యర్ మెరుపులు వృథా



బ్రిస్టల్: టీ20 వరల్డ్ చాంపియన్ భారత్‌కు మరో భంగపాటు. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో టీమిండియా వరుసగా రెండో సిరీస్ కోల్పోయింది. ఐర్లాండ్ చేతిలో వైట్‌వాష్ అయిన భారత్.. ఇప్పుడు ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌ను కూడా చేజార్చుకుంది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (49 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లతో 80 నాటౌట్) మెరిసినా మిగతా వాళ్లంతా నిరాశపరచడంతో గురువారం రాత్రి జరిగిన నాలుగో టీ20లో 9 వికెట్ల తేడాతో ఇంగ్లిష్ టీమ్ చేతిలో చిత్తయింది. భారత్ ఇచ్చిన 159 పరుగుల లక్ష్యాన్ని ఆతిథ్య జట్టు 13.5 ఓవర్లలో ఒకే వికెట్ కోల్పోయి ఛేజ్ చేసింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (35 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 79 నాటౌట్), ఫిల్ సాల్ట్ (59 నాటౌట్) దంచికొట్టారు. దాంతో మరో మ్యాచ్ మిగిలుండగానే ఐదు టీ20 సిరీస్‌ను 3-0తో సొంతం చేసుకుంది. తొలుత టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 158/7 స్కోరు చేసింది. యంగ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (15) ఓ సిక్స్, ఫోర్ కొట్టి మ-రోసారి ఆర్చర్‌కు వికెట్ ఇచ్చుకోగా.. ఇషాన్ (4), అభిషేక్ (16) ఫెయిలయ్యారు. 48/3తో భారత ఇబ్బందుల్లో పడిన దశలో కెప్టెన్ అయ్యర్ ఇన్నింగ్స్ బాధ్యతను తీసుకున్నాడు. శివమ్ దూబే (22) కాసేపు సహకారం అందించినా తిలక్ (11), సుందర్ (5) నిరాశపరచడంతో భారత్ తక్కువ స్కోరుకే పరిమితం అయ్యింది. ఆర్చర్ (2/20), జోష్ టంగ్ (2/36) చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఇరు జట్ల మధ్య చివరి, ఐదో టీ20 శనివారం జరుగుతుంది.

## సౌరభ్ గంగూలీకి అరుదైన గౌరవం



భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీకి అరుదైన గౌరవం దక్కింది. అతడికి ప్రతిష్ఠాత్మక ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కింది. బుధవారం గంగూలీ తన 54వ పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేకమైన రోజునే ఆయనకు ఈ గౌరవం దక్కడం విశేషం. కాగా, స్కాట్లాండ్ వేదికగా జులై 8 నుంచి 11 దాకా ఐసీసీ బోర్డు మీటింగ్ జరగనుంది. ఈ సమావేశం ముగిసిన తర్వాత గంగూలీ పేరును అధికారికంగా హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చనున్నారు. ఈ గౌరవం దక్కడంపై గంగూలీ స్పందించాడు. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు కల్పించడం తనకు దక్కిన గొప్ప గౌరవం అని గంగూలీ అన్నాడు. ఇందుకుగానూ ఐసీసీ బోర్డు, ఐసీసీ ఛైర్మన్ జై షాకు థాంక్స్ చెబుతూ ఎక్స్?లో ఓ పోస్టు చేశాడు. 'నన్ను హాల్ ఆఫ్ ఫేమ్?లో చేర్చినందుకు ఐసీసీ, బోర్డు ఛైర్మన్ జై షాకు ధన్యవాదాలు. ఇది నాకు దక్కిన గొప్ప గౌరవం. ఇప్పటివరకు హాల్ ఆఫ్ ఫేమ్?లో చోటు దక్కించుకున్న భారతీయులలో నేనూ ఒకడిని కావడం, అలాగే గొప్ప వ్యక్తుల పేర్లతో పాటు నా పేరు కూడా చేరడం ఆనందంగా ఉంది' అని గంగూలీ ఎక్స్ పోస్టులో రాసుకొచ్చాడు. కాగా, ఈ ఘనత దక్కించుకున్న 12వ భారత క్రికెటర్ గంగూలీ. భారత క్రికెట్‌కు గంగూలీ 2000 నుంచి 2005 మధ్య కెప్టెన్సీగా సేవలు అందించారు. ముఖ్యంగా మ్యాచ్-ఫిక్సింగ్ సంక్షోభం తర్వాత జట్టును పునర్నిర్మించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. గంగూలీ 113 టెస్టుల్లో 7,212 పరుగులు, అలాగే 311 వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లలో 11,363 పరుగులు సాధించాడు. ఇదిలా ఉండగా, సౌరభ్ గంగూలీ పుట్టినరోజు సందర్భంగా 'దాదా: ది సౌరభ్ గంగూలీ స్టోరీ' బయోపిక్ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది ఆ సినీ బృందం. బాలీవుడ్ కథా నాయకుడు రాజ్‌కుమార్ రావ్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం వచ్చే ఏడాది మే 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విక్రమాదిత్య దర్శకత్వం వహిస్తుండగా, లవ్ రంజన్, అంకుర్ గార్గ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా చిత్రబృందం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా రిలీజ్ చేసింది. గంగూలీ 'జెర్సీ' మూమెంట్‌ను గుర్తుచేస్తున్నట్లున్న ఈ ఫస్ట్‌లుక్‌కు నెటిజన్లు, గంగూలీ అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. నాట్‌వెస్ట్ ట్రోఫీలో భాగంగా 2002లో లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ జట్టుపై భారత్ గెలిచినప్పుడు స్టేడియం బాల్కనీలో ఉన్న గంగూలీ తన జెర్సీని విప్పి చేత్తో తిప్పుతూ సంబరాలు చేసుకున్న దృశ్యాన్ని క్రికెట్ అభిమానులు ఇప్పటికీ మరచిపోలేరు. తాజాగా విడుదలైన ఫస్ట్‌లుక్‌లో రాజ్‌కుమార్ రావ్ ఆ ఐకానిక్ మూమెంట్‌ను రీక్రియేట్ చేశారు. భారత క్రికెట్ చరిత్రలో అత్యంత చిరస్మరణీయమైన జ్ఞాపకంగా క్రీడాభిమానుల మదిలో నిలిచిపోయిన ఈ దృశ్యాన్ని గంగూలీ ఇన్‌స్టాలో పంచుకున్నారు. 'అత్యుత్తమ బహుమతి! మీరు నా కవర్ డ్రైవ్ ఆడడం చూడడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను రాజ్‌కుమార్' అనే క్యాప్షన్ పెట్టారు. యువ క్రికెటర్ నుంచి ఇండియాలో అత్యంత ప్రభావవంతమైన కెప్టెన్‌లో ఒకరిగా ఎదిగిన గంగూలీ ప్రయాణాన్ని ఈ సినిమాలో చూపిస్తున్నట్టు చిత్రవర్గాలు తెలిపాయి.

## గంభీర్‌పై మాజీ హెడ్ కోచ్ అనిల్ కుంబ్లే విమర్శలు




టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై మాజీ హెడ్ కోచ్ అనిల్ కుంబ్లే విమర్శలు గుప్పించాడు. ఇంగ్లండ్‌తో మూడో టీ20లో టీమిండియా అనుసరించిన వ్యూహాలను తప్పుబట్టాడు. ముఖ్యంగా శివమ్ దూబేను కాదని హర్షిత్ రాణాను అప్‌ది ఆర్డర్ ఆడించడం తెలివి తక్కువ నిర్ణయమని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. అంతేకాకుండా జట్టులో నిరంతరం ఆటగాళ్లను మార్చడం సరికాదని సూచించాడు. ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా వరుస పరాజయాలతో సతమతమవుతున్న సంగతి తెలిసిందే. మంగళవారం జరిగిన మూడో టీ20లో 202 పరుగుల లక్ష్య ఛేదనలో 76 పరుగులకే కుప్పకూలిన టీమిండియా.. 125 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. పరుగుల పరంగా పొట్టి ఫార్మాట్‌లో భారత్‌కు ఇదే ఘోర పరాజయం. ఈ మ్యాచ్‌లో పవర్ ప్లేలోనే 5 వికెట్లు కోల్పోవడంతో శివమ్ దూబేకు బదులు హర్షిత్ రాణాను బ్యాటింగ్‌కు పంపించారు. ఈ వ్యూహం బెడిసికొట్టింది. ఈ నిర్ణయాన్ని ఈ మ్యాచ్‌కు కామెంటేటర్‌గా వ్యవహరించిన దినేశ్ కార్తీక్ ఆ సమయంలోనే తప్పుబట్టాడు. ఏంటి తమాషా చేస్తున్నారా? అని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో కూడా హర్షిత్ రాణా పవర్ ప్లేలో బ్యాటింగ్ చేయడం చూడలేదని తన కామెంట్రీలో అసహనం వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్ గురించి అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన అనిల్ కుంబ్లే.. టీమిండియా మేనేజ్‌మెంట్ తీరుపై విమర్శలు గుప్పించాడు. 'టీ20 క్రికెట్‌లో ఎప్పుడైనా అత్యుత్తమ బ్యాటర్లను ముందు బ్యాటింగ్‌కు పంపించాలి. శివం దూబే లాంటి అద్భుతమైన బ్యాటర్ కంటే ముందు హర్షిత్ రాణాను బ్యాటింగ్‌కు పంపడం తప్పుడు నిర్ణయం. ఇప్పటికే తన సత్తా నిరూపించుకున్న ఆటగాడి కంటే.. ఎనిమిదో నంబర్ బ్యాటర్‌ను ముందు పంపి మ్యాచ్ గెలవాలని చూడటం కంటే మూర్ఖత్వం మరొకటి లేదు. ఈ తరం క్రికెట్‌లో ఈ వ్యూహాలు పని చేయవు. టీమిండియా తమ లైనప్‌లో చాలా మార్పులు చేస్తోంది. ఈ విధానాన్ని ఇకనైనా ఆపాలి. బౌలర్లు నిరంతరం మారుతూనే ఉన్నారు. ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్‌లో విఫలమయ్యాడని ప్రసిద్ధ్ కృష్ణను పక్కన పెట్టారు. ప్రిన్స్ యాదవ్ జట్టులోకి వచ్చి అద్భుతంగా బౌలింగ్ చేసి.. రెండో టీ20లోనూ మూడు వికెట్లు తీశాడు. అయినప్పటికీ భారత్ ఆ మ్యాచ్‌లో ఓడిపోయింది. టీమిండియా తమ ఐదుగురు ప్రధాన బౌలర్లకే కట్టుబడి ఉండాలి. బ్యాటర్లు పరుగులు చేస్తారు. కానీ బౌలర్లు మాత్రమే మ్యాచ్‌లు గెలిపిస్తారు. ఈ విషయాన్ని టీమిండియా మేనేజ్‌మెంట్ గ్రహించాలి.'అని గంభీర్ పేరు ప్రస్తావించకుండా అనిల్ కుంబ్లే చురకలంటించాడు.

## మేజర్ లీగ్ క్రికెట్ 2026 సీజన్‌లో సరికొత్త రికార్డు

మేజర్ లీగ్ క్రికెట్ 2026 సీజన్‌లో సరికొత్త రికార్డు నమోదైంది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆటగాడైన సౌతాఫ్రికా యువ సెన్సేషన్ లువాన్-డ్రే ప్రిటోరియస్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ తరఫున బరిలోకి దిగిన ఈ 20 ఏళ్ల బ్యాటర్, ఎంఐ న్యూయార్క్‌పై విశ్వరూపం ప్రదర్శించాడు. కేవలం 52 బంతుల్లోనే 10 ఫోర్లు, 5 సిక్సర్లతో అజేయంగా 102 పరుగులు చేసి.. మేజర్ లీగ్ క్రికెట్ చరిత్రలోనే శతకం సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. డల్లాస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ 9 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఎంఐ న్యూయార్క్ భీకర బౌలింగ్ ధాటికి పరుగుల వరద పారించలేకపోయింది. నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి కేవలం 143 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం క్రీజులోకి వచ్చిన ప్రిటోరియస్ తొలి ఓవర్ నుంచే పరుగుల దాడి చేయడంతో మరో 26 బంతులు మిగిలి ఉండగానే శాన్ ఫ్రాన్సిస్కో అలవోకగా విజయం సాధించింది. భారీ హిట్టింగ్‌తో స్టేడియాన్ని హోరెత్తించిన ఈ మెరుపు ఇన్నింగ్స్ వెనుక ఓ ఇంట్రెస్టింగ్ స్టోరీ ఉంది. ప్రిటోరియస్ ఈ రికార్డు ఇన్నింగ్స్ ఆడింది తన సొంత బ్యాట్‌తో కాదు. తన ఓపెనింగ్ భాగస్వామి ఫిన్ అలెన్ బ్యాట్‌ను అడిగి మరి తీసుకున్నాడు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్న తర్వాత ప్రిటోరియస్ నవ్వుతూ.. "నేను ఫిన్ అలెన్ బ్యాట్‌తో ఆడాను. నా బ్యాట్‌తో ఆడితే బహుశా ఇన్ని భారీ సిక్సర్లు కొట్టలేకపోయేవాడిని. ఇప్పుడు ఎలాగైనా ఈ బ్యాట్‌ను నా బ్యాగ్‌లో శాశ్వతంగా పెట్టేసుకోవాలి" అని పేర్కొన్నాడు. ఈ అద్భుత విజయంతో శాన్ ఫ్రాన్సిస్కో జట్టు ప్లేఆఫ్స్ అవకాశాలను పెంచుకుంది. ప్రస్తుత టోర్నమెంట్‌లో ప్రిటోరియస్ వరుస హాఫ్



సెంచరీలతో భీభత్సం సృష్టిస్తున్నాడు. ఇప్పటివరకు 69.16 అద్భుతమైన సగటుతో, 182.01 వేగవంతమైన స్ట్రైక్ రేట్‌తో టోర్నీలోనే అత్యధికంగా 415 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. గతంలో వాషింగ్టన్ ఫ్రీడమ్ ఆటగాడు మిచెల్ ఓవెన్ నెలకొల్పిన అత్యంత పిన్న వయస్కుడి సెంచరీ రికార్డును ప్రిటోరియస్ ఈ మ్యాచ్‌తో బ్రేక్ చేశాడు. అంతకుముందు ఎంఐ న్యూయార్క్ జట్టులో ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ 35 పరుగులు చేయగా.. కెప్టెన్ నికోలస్ పూరన్ 19 పరుగులకే పరిమితమయ్యాడు. శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ తరఫున కెప్టెన్ మాథ్యూ షార్ట్ బాల్‌తో అద్భుతంగా రాణించి మూడు వికెట్లు పడగొట్టాడు. పేసర్లు హారీస్ రవూఫ్, ఆరోన్ హార్డీ చెరో రెండు వికెట్లతో ప్రత్యర్థి బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీశారు. ప్రిటోరియస్ సెంచరీ షోతో శాన్ ఫ్రాన్సిస్కో జట్టు ఈ టోర్నీలో మరింత ముందంజ వేసే దిశగా సాగుతోంది.




## నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చేసిన పెద్ది

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'పెద్ది' నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, థియేటర్ వెర్షన్ కంటే ఓటీటీలో కొన్ని సీన్స్ యాడ్ చేశారు. రన్‌టైం కారణంగా కట్ చేసిన సన్నివేశాలను, థియేటర్‌లో విడుదలైయ్యాక తొలగించిన సీన్స్‌ను కూడా ఇందులో యాడ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో అభిమానులు ఖుష్ అవుతున్నారు. తెలుగుతో పాటు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి వచ్చింది. కథేంటంటే.. విజయనగరం జిల్లాలోని కొండ కింద ఊరు అది. వందల మంది జీవనం సాగిస్తున్నా.. ప్రభుత్వ రికార్డుల్లో ఆ ఊరికి గుర్తింపు లేదు. అందుకే ఆ ఊరు అన్నా, అక్కడి నుంచి వచ్చిన మనుషులన్నా అందరికీ చిన్న చూపు. ఆ ఊళ్లో పుట్టి పెరిగిన వాడే పెద్ది (రామ్‌చరణ్). రోజూ విజయనగరం వెళ్లి కూలి పనులు చేస్తాడు. పేరుకి కూలీ అయినా క్రికెట్‌లో మాత్రం రాటుదేలిన ఆటగాడు. అందుకే విజయనగరం, బొబ్బిలి క్రికెట్ జట్లు వేలంలో పెద్దిని కొనేందుకు పోటీపడుతుంటాయి. ఆరు బంతులకు ఆరు సిక్సర్లు కొట్టగలిగిన మొనగాడైన పెద్దిని అంతా ఆట కూలీ అని పిలుస్తుంటారు. అలాంటి పెద్ది క్రికెట్‌ని వదిలి కుస్తీ క్రీడాకారుడిగా ఎందుకు మారాల్సి వచ్చింది? ఈ కథలో అచ్చియమ్మ (జాన్వీ కపూర్) ఎవరు?తన గ్రామం కోసం పెద్ది ఏం చేశాడు? అన్నదే సినిమా కథ.

## నేడు విడుదలవుతున్న ..లెనిన్

### మరికొన్న డబ్బింగ్ మూవీలు కూడా సందడి



ఈ నెల రెండో శుక్రవారం బాక్సాఫీస్ వద్ద సరికొత్త చిత్రాల సందడి నెలకొనబోతోంది. ఈ వారం టాలీవుడ్ నుంచి అఖిల్ అక్కినేని మోస్ట్ అవేటెడ్ యాక్షన్ డ్రామా 'లెనిన్' నేరుగా థియేటర్లలోకి వస్తుండగా, దీనికి పోటీగా భారీ సంఖ్యలో డబ్బింగ్ సినిమాలు కూడా రేసులో నిలిచాయి. ఇక వైవిధ్యమైన కథాంశాలతో, విభిన్న జోనర్లలో ప్రేక్షకులను అలరించేందుకు ఆసక్తికరమైన చిత్రాలు విడుదలవుతున్నాయి. అఖిల్ అక్కినేని కెరీర్‌లోనే అత్యంత రగ్గడ్ లుక్‌లో కనిపించనున్న యాక్షన్ డ్రామా 'లెనిన్'. మురళి కిషోర్ అబ్బురు దర్శకత్వంలో రాయలసీమ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ఒక అందమైన ప్రేమకథ హింసాత్మక మలుపులు తిరిగితే ఎలా ఉంటుందనే కథాంశంతో వస్తున్న ఈ సినిమాను నాగార్జున అక్కినేని, సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. థమన్ ఎస్ దీనికి సంగీతం అందించారు. ఇకపోతే మైథాలజీ మరియు యాక్షన్ ఎలిమెంట్స్‌తో వస్తోన్న చిత్రం 'వాసుదేవ సుతం'. పూరీ జగన్నాథ ఆలయంలో దాగి ఉన్న ఒక పవిత్రమైన శక్తిని రక్షించడానికి ఒక యువకుడు చేసే పోరాటమే ఈ సినిమా కథ. మాస్టర్ మహేంద్రన్, అంబికా వాణి, సుమేధా బజాజ్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి వైకుంఠ్ బోను దర్శకత్వం వహించగా, మణిశర్మ సంగీతాన్ని సమకూర్చారు.ఇకపోతే మలయాళంలో విడుదలై తెలుగులో రాబోతున్న సస్పెన్స్ థ్రిల్లర్ 'ఐ, నోబడీ'. నిసామ్ బషీర్ దర్శకత్వంలో పృథ్వీరాజ్ సుకుమారన్, పార్వతి తిరువోతు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం, ఒక భారీ బ్యాంక్ దోపిడీ కేసులో అన్యాయంగా ఇరుక్కున్న ఒక సాధారణ వ్యక్తి తన నిర్దోషిత్వాన్ని ఎలా నిరూపించు కున్నాడు అనే కథతో సాగుతుంది. తమిళ రొమాంటిక్ కామెడీ చిత్రం 'లవ్ ఓ లవ్' కూడా నేడు తెలుగు ప్రేక్షకులను పలకరించనుంది. మహేష్ రాజేంద్రన్ దర్శకత్వంలో పవిష్ నారాయణన్, నాగ దుర్గ, ఆదిత్య కతిర్ నటించిన ఈ సినిమా, అప్పుల్లో మునిగిపోయిన ఒక యువకుడి ప్రేమకథ చుట్టూ తిరుగుతుంది. ఇందులో ప్రముఖ దర్శకులు సెల్వరాఘవన్, కె. ఎస్. రవికుమార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.ప్రేమ, బ్రేకప్ మరియు గుండె లోతుల్లోని భావాల సమాహారంగా వస్తోన్న భావోద్వేగభరిత చిత్రం 'హృదయం మురళి'. అథర్వ మురళి, ప్రీతి ముకుందన్ జంటగా ఆకాష్ భాస్కరన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కాయాదు లోహర్, నిహారిక ఎన్.ఎమ్ ఇతర పాత్రలు పోషించారు. తమిళంలో 'ఇదయం మురళి'గా, తెలుగులో 'హృదయం మురళి'గా ఈ సినిమా రిలీజ్ కానుంది. బాలీవుడ్ నుంచి నవ్వుల పండగను తీసుకురావడానికి 'ధమాల్ 4' వస్తోంది. ఇంద్ర కుమార్ దర్శకత్వంలో అజయ్ దేవగన్, రితీష్ దేశ్‌ముఖ్, అర్షద్ వార్సి, జావేద్ జాఫేరి, సంజయ్ మిశ్రా, రవి కిషన్ కలయికలో వస్తోన్న ఈ క్రేజీ కామెడీ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను నవ్వించడానికి సిద్ధమైంది. ఇలా విభిన్నమైన జోనర్లతో, భారీ సంఖ్యలో డబ్బింగ్ సినిమాలతో ఈ శుక్రవారం బాక్సాఫీస్ కళకళలాడబోతోంది.



## 'మైసా' కోసం రష్మిక సాహసం.. అండర్‌వాటర్‌లో భారీ ఫైట్!



ప్రముఖ కథానాయిక రష్మిక మందన్న తన తదుపరి చిత్రం 'మైసా' కోసం ఒక అరుదైన సాహసాన్ని ప్రదర్శించారు. భారతీయ చలనచిత్ర చరిత్రలో తొలిసారిగా ఒక కథానాయిక నీటి అడుగున భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను పూర్తి చేయడం విశేషం. ఈ ఉత్కంఠభరిత ఘట్టాన్ని ఎటువంటి డూప్ సహాయం తీసుకోకుండా రష్మిక స్వయంగా పూర్తిచేయడం గమనార్హం. ఈ విషయాన్ని తెలియజేస్తూ రష్మిక గురువారం సోషల్ మీడియా వేదికగా ఒక ఆసక్తికర పోస్ట్‌ను పంచుకున్నారు. "నా కెరీర్‌లో ఇంతకంటే సవాలుతో కూడిన పని ఇప్పటివరకు చేయలేదు. ఈ చిత్రం కోసం మేం ఎంతో శ్రమిస్తున్నాం, ఇదే నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తోంది" అని పేర్కొంటూ స్విమ్మింగ్ పూల్‌లో ఉన్న ఒక చిత్రాన్ని షేర్ చేశారు. రెండు రోజుల వ్యవధిలో దాదాపు 20 గంటల పాటు నీటి అడుగున ఈ హై-ఇంటెన్సిటీ ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరించినట్లు చిత్ర బృందం వెల్లడించింది. రవీంద్ర పుల్ల దర్శకత్వంలో 'మైసా' చిత్రం ఒక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. గిరిజన నేపథ్యంతో సాగే ఈ కథలో రష్మిక ఒక గోండు గిరిజన యువతిగా అత్యంత శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. "భారతీయ యాక్షన్ సినిమాలలో ఇది ఒక నూతన అధ్యాయం" అని చిత్ర నిర్మాణ సంస్థ అన్‌ఫార్ములా ఫిల్మ్స్ పేర్కొంది. ఈ విశిష్ట పాత్ర కోసం రష్మిక బ్యాంకాక్‌లో ప్రత్యేకంగా స్టంట్ శిక్షణ కూడా పొందారు. ఈ సినిమా టీజర్ అప్‌డేట్‌ను త్వరలోనే వెల్లడించనున్నట్లు, ఈ ఏడాదే చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.

## క్యూట్ శ్రిధా కిల్లర్ బికినీ లుక్స్ వైరల్

టాలీవుడ్ ప్రేక్షకులకు శ్రిధా చౌదరి పరిచయం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తెలుగు, తమిళ చిత్రసీమలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న ఈ బెంగాలీ బ్యూటీ.. వెండితెరపైనే కాకుండా డిజిటల్ వేదికలపైనా సంచలనాలు సృష్టిస్తోంది. ముఖ్యంగా పాపులర్ వెబ్ సిరీస్ -ఆశ్రమ్-లో అత్యుత్తమ నటనతో దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్న శ్రిధా ప్రస్తుతం సోషల్ మీడియాలోనూ మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయింది. తాజాగా శ్రిధా చౌదరి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. బీచ్ బ్యాక్‌డ్రాప్‌లో హాట్ బికినీ లుక్‌లో ఉన్న ఫోటోలను షేర్ చేసిన ఈ భామ --మాన్‌సూన్ బ్లూస్? మోర్ లైక్ మాన్‌సూన్ మ్యూస్-- అంటూ ఆసక్తికరమైన క్యాప్షన్ ఇచ్చారు. వర్షాకాలం వాతావరణంలోనూ తన పర్‌ఫెక్ట్ బీచ్ బాడీ.. గ్లామర్‌ను ఫిట్‌నెస్‌ను ఎలివేట్ చేస్తూ చేసిన ఈ ఫోటోషూట్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. క్యూటీ అందాలకు ఫిదా అవుతున్న ఫ్యాన్స్ లైకులు, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఈ రేంజ్ క్రేజ్‌ను శ్రిధా చౌదరి కమర్షియల్‌గానూ ఎంతో స్మార్ట్‌గా ఉపయోగించుకుంటోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి పెరిగిన ఫాలోయింగ్‌ను దృష్టిలో ఉంచుకొని బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు క్యూ కడుతున్నాయి. ఇన్ స్టా, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాల్లో ఒక్కో ప్రమోషనల్ యాడ్ పోస్ట్ లేదా కొల్లాబరేషన్‌కు శ్రిధా భారీగానే వసూళ్లు సాధిస్తోందని టాక్. బ్రాండ్ వాల్యూని బట్టి ఒక్కో పోస్ట్‌కు లక్షల్లో పారితోషికం అందుకుంటూ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గానూ దూసుకుపోతోంది.

# సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న చిట్కాలు దంతాలను తెల్లగా మారుస్తాయా.. నిపుణులు ఏమంటున్నారు..



దంతాలను తెల్లగా మార్చుకోవచ్చని చెబుతూ సోషల్ మీడియాలో ఎన్నో చిట్కాలు వైరల్ అవుతుంటాయి. చార్కోల్ పౌడర్ నుంచి పర్పుల్ టూత్‌పేస్ట్, ఆయిల్ పుల్లింగ్ వరకు అనేక పద్ధతులు తక్షణ ఫలితాలు ఇస్తాయని ప్రచారం జరుగుతోంది. అయితే వీటిలో ఏవి నిజంగా పనిచేస్తాయి? ఏవి కేవలం అపోహలు? మరికొన్ని దీర్ఘకాలంలో దంతాల ఆరోగ్యానికి హానికరమా? అనే విషయాలను దంత ఆరోగ్య నిపుణులు వివరించారు. దంతాలపై ఏర్పడే మరకల స్వభావాన్ని బట్టి చికిత్స మారుతుందని, సోషల్ మీడియాలో కనిపించే ప్రతి చిట్కాను నమ్మకూడదని వారు సూచిస్తున్నారు. హైడ్రోజన్ పెరాక్సైడ్ ఆధారిత ఉత్పత్తులు దంతాలను నిజంగా తెల్లగా మార్చగలవని నిపుణులు చెబుతున్నారు. ఇవి దంతాల రంగును బ్లీచ్ చేసి ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తాయి. క్లినిక్‌లలో లేదా మెడికల్ స్టోర్లలో లభించే చాలా వైటెనింగ్ ఉత్పత్తుల్లో ఇదే ప్రధాన పదార్థంగా ఉంటుంది. అయితే దీని సాంద్రత సరైన మోతాదులో లేకపోతే చిగుళ్లకు ఇబ్బంది, చల్లని పదార్థాలు తిన్నప్పుడు దంతాల సున్నితత్వం వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల దంత వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే ఈ చికిత్స చేయించుకోవడం మంచిది.

## బేకింగ్ సోడా, ఆయిల్ పుల్లింగ్..

బేకింగ్ సోడా దంతాలపై ఉండే పైపొర మరకలను కొంతవరకు తొలగించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే స్వల్ప రాపిడి గుణం వల్ల ఉపరితలంపై పేరుకుపోయిన మరకలు తగ్గే అవకాశం ఉంటుంది. అందుకే కొన్ని టూత్‌పేస్ట్‌లలో దీనిని ఉపయోగిస్తారు. అయితే దీన్ని తరచూ లేదా బలంగా రుద్దడం వల్ల దంతాల ఎనామెల్ దెబ్బతినే ప్రమాదం ఉ ంటుంది. కాబట్టి దీని ప్రభావం పరిమితంగానే ఉంటుందని గుర్తుంచుకోవాలి. కొబ్బరి నూనె లేదా నువ్వుల నూనెతో చేసే ఆయిల్ పుల్లింగ్ వల్ల నోటిలో ఉండే ప్లాక్ కొంతవరకు తగ్గుతుంది. అయితే ఇది దంతాలను తెల్లగా మార్చే పద్ధతి కాదు. ముఖ్యంగా బ్రష్ చేయకుండా కేవలం ఆయిల్ పుల్లింగ్‌పైనే ఆధారపడితే నోటి పరిశుభ్రత దెబ్బతినే అవకాశం ఉంటుంది. అందువల్ల దీనిని బ్రషింగ్‌కు ప్రత్యామ్నాయంగా కాకుండా, అదనపు అలవాటుగా మాత్రమే చూడాలి.

## పర్పుల్ టూత్ పేస్ట్, యాక్టివేటెడ్ చార్‌కోల్..

పర్పుల్ టూత్‌పేస్ట్ ఇటీవలి కాలంలో సోషల్ మీడియాలో విపరీతంగా ప్రాచుర్యం పొందింది. ఇందులో ఉండే ఊదా రంగు పిగ్మెంట్లు దంతాలపై ఉండే పసుపు ఛాయలను తాత్కాలికంగా తగ్గించి దంతాలు మరింత తెల్లగా కనిపించేలా చేస్తాయి. అయితే ఇది కేవలం కంటి మాయ మాత్రమే. దంతాల రంగులో శాశ్వత మార్పు తీసుకురాదు లేదా మరకలను తొలగించదు. సరైన విధంగా ఉపయోగిస్తే ఇది సురక్షితమే అయినప్పటికీ, దీన్ని అసలైన వైటెనింగ్ చికిత్సగా భావించకూడదు. యాక్టివేటెడ్ చార్కోల్ కూడా సోషల్ మీడియాలో బాగా ప్రచారం పొందిన చిట్కాల్లో ఒకటి. ఇది దంతాలపై ఉండే కొంత ఉపరితల మరకను తొలగిస్తుంది. కానీ దంతాల అసలు రంగును మార్చగలదనే శాస్త్రీయ ఆధారాలు లేవు. అంతేకాకుండా దీన్ని ఎక్కువకాలం ఉపయోగిస్తే రాపిడి వల్ల ఎనామెల్ క్రమంగా పలుచబడుతుంది. ఎనామెల్ దెబ్బతిన్న తర్వాత అది తిరిగి ఏర్పడదు. ఫలితంగా లోపలి పసుపు రంగు పొర బయటకు కనిపించి దంతాలు మరింత పసుపు రంగులో కనిపించే అవకాశం ఉంటుంది.

## నిపుణులను సంప్రదించాలి..

దంతాలను ఎక్కువకాలం తెల్లగా, ఆరోగ్యంగా ఉంచాలంటే ప్రతిరోజూ ఉదయం, రాత్రి ఫ్లోరైడ్ ఉన్న టూత్‌పేస్ట్‌తో రెండుసార్లు బ్రష్ చేయడం, ఫ్లాస్ ఉపయోగించడం, కాఫీ, టీ, శీతల పానీయాలను పరిమితంగా తీసుకోవడం అవసరం. పొగాకు వినియోగానికి దూరంగా ఉ ండటం కూడా చాలా ముఖ్యం. అలాగే క్రమం తప్పకుండా దంత వైద్యుడితో దంతాలను శుభ్రం చేయించుకోవడం మంచిది. దంతాల రంగులో నిజమైన, దీర్ఘకాలిక మార్పు కావాలంటే సోషల్ మీడియా చిట్కాల కంటే నిపుణుల పర్యవేక్షణలో చేసే వైటెనింగ్ చికిత్సే ఉత్తమ మార్గమని నిపుణులు సూచిస్తున్నారు.



# రాత్రి నిద్రకు ముందు ఈ అలవాట్లు ఉంటే మానేయండి.. లేదంటే నిద్ర సరిగ్గా పట్టదు..

ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం మంచి ఆహారం తీసుకోవడం మాత్రమే కాదు, రోజువారీ జీవనశైలిలోని చిన్న చిన్న అలవాట్లపైనా శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉ ంది. ముఖ్యంగా రాత్రి పడుకునే ముందు చేసే కొన్ని సాధారణ అలవాట్లు క్రమంగా నిద్ర నాణ్యతను, జీర్ణక్రియను, గుండె ఆరోగ్యాన్ని, జీవక్రియను ప్రతికూలంగా ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పడుకునే ముందు ఎక్కువ మొత్తంలో నీరు తాగడం ఆరోగ్యానికి మంచిదని చాలామంది భావిస్తారు. అయితే రోజంతా తగినంత నీరు తాగకుండా, రాత్రి ఒక్కసారిగా ఎక్కువ నీరు తాగడం వల్ల రాత్రి మధ్యలో పలుమార్లు మూత్రానికి లేవాల్సి వచ్చే నాక్టూరియా సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా 60 ఏళ్లు దాటిన వారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుందని, దీంతో గాఢ నిద్రకు అంతరాయం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

## మొబైల్ ఫోన్‌లను వాడడం..

పడకపై పడుకున్న తర్వాత మొబైల్ ఫోన్ స్క్రోల్ చేయడం కూడా నిద్రకు శత్రువుగా మారుతుంది. ఫోన్ స్క్రీన్ నుంచి వెలువడే నీలి కాంతి (బ్లూ లైట్) శరీరంలో నిద్రకు అవసరమైన మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీంతో నిద్ర పట్టడానికి ఎక్కువ సమయం పట్టడమే కాకుండా మధ్యలో మెలకువలు రావడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. రాత్రి ఆలస్యంగా భోజనం చేయడం లేదా పడుకునే సమయానికి దగ్గరగా ఆహారం తీసుకోవడం కూడా మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. పడుకునే సమయానికి మూడు గంటల లోపు భోజనం చేస్తే గ్యాస్ట్రో ఈసోఫేజియల్ రిఫ్లక్స్ వ్యాధి (+జు=ఐ) లేదా యాసిడ్ రిఫ్లక్స్ లక్షణాలు కనిపించే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. అందువల్ల భోజనం చేసిన తర్వాత కొంత సమయం గడిచిన తర్వాత మాత్రమే నిద్రకు వెళ్లడం మంచిదని చెబుతున్నారు.

## రాత్రి పూట మద్యం సేవిస్తే..

కొంతమంది ప్రశాంతంగా నిద్రపోవడానికి రాత్రి మద్యం సేవించడం అలవాటు చేసుకుంటారు. అయితే మద్యం వల్ల నిద్ర వచ్చినట్లు అనిపించినా, నిద్ర నాణ్యత తగ్గిపోతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మెదడు విశ్రాంతికి అత్యంత కీలకమైన =జువీ నిద్ర దశ తగ్గిపోవడంతో శరీరం పూర్తిగా కోలుకునే ప్రక్రియ దెబ్బతినే అవకాశం ఉంటుంది. రాత్రి సమయంలో నొప్పి నివారణ మందులు, ముఖ్యంగా ఎన్‌ఎస్‌ఏఐడీ (చీూూ×ఐ) వర్గానికి చెందిన మందులను అవసరం లేకుండా తీసుకోవడం కూడా జాగ్రత్తగా ఉండాల్సిన విషయమని సూచిస్తున్నారు. నిద్ర సమయంలో కడుపు లోపలి రక్షణ పొర పునరుద్ధరణ సామర్థ్యం తక్కువగా ఉ ండటం వల్ల ఈ మందులు జీర్ణాశయంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కాఫీ తాగడం కూడా రాత్రి నిద్రను ప్రభావితం చేస్తుంది. కాఫీలో ఉండే కెఫీన్ శరీరంలో ఐదు నుంచి ఎనిమిది గంటల వరకు ప్రభావం చూపుతుంది. అందువల్ల మధ్యాహ్నం లేదా సాయంత్రం తాగిన కాఫీ ప్రభావం రాత్రి వరకు కొనసాగి నిద్ర పట్టడాన్ని ఆలస్యం చేస్తుంది.

## అస్తవ్యస్తమైన నిద్ర చక్రం..

ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోకుండా ఎప్పుడో ఒకప్పుడు ఆలస్యంగా, మరికొన్ని రోజులు త్వరగా పడుకోవడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. నిద్ర సమయాల్లో కేవలం ఒక గంట తేడా వచ్చినా రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం, ట్రైగ్లిసరైడ్లు అధికం కావడం, ఊబకాయం వంటి జీవక్రియ సంబంధిత సమస్యల ప్రమాదం పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. మంచి నిద్ర కోసం రోజంతా తగినంత నీరు తాగడం, రాత్రి భోజనం ముందుగానే ముగించడం, పడుకునే ముందు మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండడం, మద్యం, కెఫీన్‌ను పరిమితం చేయడం, ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం వంటి అలవాట్లను పాటించడం దీర్ఘకాలిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

# వారానికి ఒక్క ఇంజెక్షన్‌తో మధుమేహ నియంత్రణ.. భారత్‌లో నోవో నోర్డిస్క్ కొత్త ఔషధం..

డెన్మార్క్‌కు చెందిన ఔషధ సంస్థ నోవో నోర్డిస్క్, ప్రతిరోజూ ఇన్సులిన్ ఇంజెక్షన్లు తీసుకోవాల్సిన భయాన్ని తగ్గిస్తూ, వారానికి ఒక్కసారి మాత్రమే తీసుకునే కొత్త బేసల్ ఇన్సులిన్ అవిక్లీ (ఇన్సులిన్ ఐకోడెక్)ను భారత్‌లో విడుదల చేసింది. ప్రపంచంలో ఈ ఔషధాన్ని ప్రవేశపెట్టిన ఆరో దేశంగా భారత్ నిలిచింది. కంపెనీ తెలిపిన ప్రకారం, ఇది ప్రపంచంలోనే తొలి వారానికి ఒక్కసారి తీసుకునే బేసల్ ఇన్సులిన్ ఇంజెక్షన్ కావడం విశేషం. ఈ చికిత్సతో ఏడాదిలో తీసుకోవాల్సిన ఇంజెక్షన్ల సంఖ్య 365 నుంచి కేవలం 52కు తగ్గుతుంది. టైప్-1, టైప్-2 మధుమేహంతో బాధపడుతున్న వారికి ఈ ఔషధానికి అనుమతి లభించింది. నోవో నోర్డిస్క్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విక్రాంత్ శ్రోత్రియా మాట్లాడుతూ అవిక్లీని ఒక విప్లవాత్మక ఉత్పత్తి అని కొందరు అంటున్నారని, కానీ తాను దీన్ని టైప్-2 మధుమేహ రోగులకు ఒక పరిష్కారంగా చూస్తున్నానని తెలిపారు.

## భయంతో ఇన్సులిన్ తీసుకోవడం లేదు..

భారత్‌లో ప్రస్తుతం 10.1 కోట్ల మందికిపైగా మధుమేహంతో జీవిస్తున్నప్పటికీ, ఇన్సులిన్ వినియోగం ఇంకా చాలా తక్కువగానే ఉందని ఆయన చెప్పారు. ప్రస్తుతం కేవలం 60 నుంచి 70 లక్షల మంది మాత్రమే ఇన్సులిన్ ఉపయోగిస్తున్నారని, అయితే మొత్తం రోగుల్లో సుమారు 25 నుంచి 30 శాతం మందికి ఇన్సులిన్ ప్రారంభించాల్సిన అవసరం ఉంటుందని వివరించారు. చాలామంది రోగులు ప్రతిరోజూ ఇంజెక్షన్లు తీసుకోవాల్సి వస్తుందనే భయంతో ఇన్సులిన్ చికిత్సను ప్రారంభించడాన్ని వాయిదా వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వారానికి ఒక్కసారి మాత్రమే తీసుకునే బేసల్ ఇన్సులిన్ అందుబాటులోకి రావడంతో ఆ భయం గణనీయంగా తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అందుబాటు ధరల్లోనే..



అవిక్లీ ధరలను కూడా భారత మార్కెట్‌కు అనుగుణంగా పోటీ స్థాయిలో నిర్ణయించినట్లు నోవో నోర్డిస్క్ వెల్లడించింది. 700 ఇన్సులిన్ యూనిట్లు కలిగిన 1 మిల్లీలీటర్ అవిక్లీ పెన్ ధరను రూ.2,611గా నిర్ణయించగా, 2,100 యూనిట్లు కలిగిన 3 మిల్లీలీటర్ పెన్ ధర రూ.7,883గా ఉంది. వారానికి సుమారు 70 యూనిట్ల మోతాదు తీసుకునే రోగికి ఈ చికిత్స ఖర్చు వారానికి దాదాపు రూ.261 నుంచి రూ.263 వరకు ఉంటుందని కంపెనీ తెలిపింది. భారత్‌లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న అనలాగ్ ఇన్సులిన్‌లతో పోలిస్తే ఈ ఔషధాన్ని మరింత అందుబాటు ధరలో తీసుకొచ్చామని విక్రాంత్ శ్రోత్రియా చెప్పారు. తక్కువ ఇంజెక్షన్లు, పోటీ ధరలు, దేశవ్యాప్తంగా ఉన్న పంపిణీ వ్యవస్థ కలిసివచ్చి అవిక్లీని భారీ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## విస్తృతంగా అందుబాటులోకి తేవడమే లక్ష్యం..

ప్రారంభ దశలో తక్కువ ధరల కారణంగా లాభాలపై ఒత్తిడి ఉ ంటుందా అనే ప్రశ్నకు స్పందిస్తూ, ప్రస్తుతం తమ ప్రధాన లక్ష్యం లాభాలు కాదని, రోగులకు ఈ ఔషధాన్ని ఎక్కువగా అందుబాటులోకి తీసుకురావడమేనని స్పష్టం చేశారు. శాస్త్రీయ అవగాహన, వైద్య విద్య, రోగుల ప్రాప్యతపై పెట్టుబడి పెట్టడానికి ఈ దశను వినియోగించుకుంటామని తెలిపారు. జీఎల్‌పీ-1 ఔషధాల విభాగంపైనా నోవో నోర్డిస్క్ భారీ ఆశలు పెట్టుకుంది. ప్రస్తుతం ఈ విభాగంపై నెలకొన్న ఆసక్తిని భారీ ఉత్సాహంగా అభివర్ణించిన విక్రాంత్ శ్రోత్రియా, భారత్‌లో ఈ మార్కెట్ అసలు ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైందన్నారు. భారత్‌లో ఊబకాయంతో బాధపడుతున్న వారిలో ప్రస్తుతం 0.5 శాతం కంటే తక్కువ మంది మాత్రమే ఈ తరహా ఔషధాలను ఉపయోగిస్తున్నారని, అదే అమెరికాలో ఈ శాతం 15 నుంచి 20 మధ్య ఉందని ఆయన వివరించారు.

## నోవో నోర్డిస్క్‌కు ప్రత్యేక స్థానం..

సెమాగ్లూటైడ్ ప్రత్యేక హక్కుల గడువు ముగిసినప్పటికీ నాణ్యత, విశ్వసనీయత, నమ్మకం విషయంలో నోవో నోర్డిస్క్‌కు ప్రత్యేక స్థానం కొనసాగుతుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో వెగోవీ ట్యాబ్లెట్, కాగ్రిసెమా, జెనాగామ్జైడ్, అలాగే వారానికి ఒక్కసారి ఇచ్చే గ్రోత్ హార్మోన్ వంటి కొత్త ఉత్పత్తులను కూడా కంపెనీ తీసుకురానుందని వెల్లడించారు. శాస్త్రీయ ఆవిష్కరణలు ఎప్పటికీ ఆగవని, నోవో నోర్డిస్క్‌లో విజ్ఞానం, కొత్త ఔషధాల అభివృద్ధి నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని విక్రాంత్ శ్రోత్రియా పేర్కొన్నారు.

## అల్ఫోర్స్ సీబీఎస్ఈ పాఠశాలలో ఎన్‌సీసీ ప్రత్యేక సమావేశం




కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు, ఎన్‌సీసీ అసోసియేట్ ఎన్‌సీసీ అధికారులతో (ఏఎన్‌ఓలు) 9వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి 9వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జయంత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో పాఠశాల స్థాయి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ సేవతో పాటు సమాజానికి సేవ చేసే భావనను ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో పెంపొందించవచ్చని తెలిపారు. ఎన్‌సీసీ కార్యకలాపాలపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని, దేశ రక్షణ, సేవా కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాలపై శిక్షణ అందించడం ఎన్‌సీసీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమావేశంలో 2026--27 వార్షిక కార్యాచరణ, నిర్వహించనున్న కార్యక్రమాలు, అవసరమైన వనరులు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు, ఎన్‌సీసీ ఏఎన్‌ఓలు పాల్గొన్నారు.

## కన్నెపల్లి పంప్‌హౌస్‌పై హరీశ్ రావు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు: ప్రభుత్వ విప్ విజయరమణ రావు




హైదరాబాద్, జనతా న్యూస్: కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి ఉత్తర తెలంగాణకు నీళ్లు అందించవచ్చని మాజీ మంత్రి హరీశ్ రావు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆరోపించారు. బుధవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే రూపకల్పన జరిగిందని, అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం రీడిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్షా నాలుగు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ రైతులకు ఆశించిన ప్రయోజనం కలగలేదని అన్నారు. నాలుగేళ్లలో కాళేశ్వరం ద్వారా ఎత్తిపోసిన నీటిలో గణనీయమైన భాగం తిరిగి నదిలోకే వదిలేశారని ఆరోపించారు. ఎల్లంపల్లి నుంచి అందించిన నీటిని కూడా కాళేశ్వరం నీళ్లుగానే ప్రచారం చేశారని విమర్శించారు. కాళేశ్వరం బ్యారేజీలపై జాతీయ డ్యామ్ భద్రత సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) నివేదిక వచ్చిన తర్వాత కూడా అప్పటి ప్రభుత్వం విషయాన్ని గోప్యంగా ఉంచిందని ఆరోపించారు. కాళేశ్వరం ద్వారా ఏ నియోజకవర్గానికి ఎంత నీరు అందించారో బీఆర్ఎస్ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంపై ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పిస్తోందని, రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలను వారు నమ్మబోరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇటీవల రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేశామని తెలిపారు. తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణాన్ని పూర్తి చేసి గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లి వరకు నీటిని తరలించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని విజయరమణ రావు పేర్కొన్నారు.


## శాంతిభద్రతలకు సీసీ కెమెరాల నిఘా కీలకం: సీపీ గౌష్ ఆలం

**హుజురాబాద్‌లో 21 సీసీ కెమెరాల ప్రారంభం - కమిషనరేట్‌లో మరో 700 ఏర్పాటు లక్ష్యం**



కరీంనగర్, జనతా న్యూస్: శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని సైదాబాద్ గ్రామంలో 16, కొరపల్లి గ్రామంలో 5 నూతన సీసీ కెమెరాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ప్రతి గ్రామం, పట్టణాన్ని సీసీ కెమెరాల నిఘాలోకి తీసుకురావడమే లక్ష్యమని, త్వరలో మరో 700 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం జమ్మికుంటలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న సీపీ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ గేమింగ్, మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని, యువత డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్‌కు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం 'రహవీర్' పథకం కింద రూ.25 వేల నగదు బహుమతి అందిస్తుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు సీపీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ మాధవి, సీఐ రామకృష్ణ, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా ఆయిల్‌ఫామ్ నాట్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: కలెక్టర్






సిద్దిపేట, జనతా న్యూస్: జిల్లాలో నిర్వహించనున్న మెగా ఆయిల్‌ఫామ్ నాట్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరం నుంచి ఏడీఏలు, ఏఓలు, ఏఈఓలతో నిర్వహించిన జూమ్ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి పలు సూచనలు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున నీటి లభ్యత ఉన్న రైతులు మాత్రమే వరి సాగు చేయాలని, ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న రకాల ధాన్యాలను మాత్రమే పండించాలని సూచించారు. నీటి లభ్యత లేని ప్రాంతాల్లో పత్తి, మొక్కజొన్న, కందులు, శనగలు, పెసర్లు, బొబ్బర్లు, మినుములు, సజ్జలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులతో కలిసి రైతు అవగాహన సమావేశాలు నిర్వహించి పంటల మార్పిడిపై చైతన్యం కల్పించాలని, విత్తనాల లభ్యతపై కూడా రైతులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులకు ఎకరానికి రెండు సంచుల చొప్పున అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా అక్రమ విక్రయాలు జరిగినట్లు తేలితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయిల్‌ఫామ్ సాగు లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని, రైతుల నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) ప్రక్రియను వేగవంతం చేసి వచ్చే మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఏఈఓలను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సీసీసీ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి: సీపీ గౌష్ ఆలం



హుజురాబాద్, జనతా న్యూస్: హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న సీసీసీ ఫిర్యాదులపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం పోలీసు అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, సీఐలు కరుణాకర్, వెంకట్, రామకృష్ణ, ఎస్సైలు శేఖర్, క్రాంతి, స్వాతి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

**అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**





కరీంనగర్, జనతా న్యూస్: గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సర్పంచులు, గ్రామ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామాలపై పూర్తి అవగాహనతో దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని, ప్రభుత్వ నిధులతో పాటు గ్రామపంచాయతీలు సొంత ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే గ్రామాల అభివృద్ధి స్థిరంగా కొనసాగుతుందని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద అమలవుతున్న వీజీబీఎస్--రామ్‌జీ పథకం ద్వారా వివిధ అభివృద్ధి పనులు చేపట్టే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామపంచాయతీ ప్రొఫైల్ రూపొందించి రానున్న మూడేళ్ల సమగ్ర అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ కె. అనిల్ కుమార్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ మాట్లాడుతూ, సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రొఫైల్ తయారీ, సొంత ఆదాయ వనరుల పెంపు, మూడేళ్ల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో పవన్ కుమార్, డీఆర్‌డీఓ గీత, డీఈ జనార్దన్, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, జనతా న్యూస్: జిల్లాలో లోటు వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం, వానాకాలం సాగు, తదుపరి కార్యాచరణపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతు వేదికల్లో అవగాహన సమావేశాలు నిర్వహించి ఆరుతడి పంటలు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే పంటల ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించి రైతుల నష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. జిల్లాలో యూరియా కొరత లేదని, ఆన్‌లైన్ విధానంలో ఎరువుల పంపిణీ కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న వడ్లను మాత్రమే సాగు చేస్తే బోనస్ పొందే అవకాశం ఉంటుందని రైతులకు వివరించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేస్తూ నీటి లభ్యత, పంటల ఎంపిక, వాతావరణ సూచనలపై రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. మండలాల వారీగా పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తానని, రైతులు అధికారుల సూచనలు పాటించి వదంతులను నమ్మవద్దని కలెక్టర్ కోరారు. వ్యవసాయ అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, వీబీజీఆర్ఎస్ (ఉపాధి హామీ) పనులను సమర్థవంతంగా అమలు చేసి గ్రామీణ కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**



కరీంనగర్, జనతా న్యూస్: ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్, ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) ప్రఫుల్ దేశాయ్ కోరారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై సమీక్షించారు. ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు, దరఖాస్తుల పూరణకు సంబంధించిన సమస్యలను పార్టీ ప్రతినిధులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సమస్యలను జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com